VASANTH KUMAR
Director
Victoria Consultants
Overseas Educational Services
(Australia, Canada, U.K. U.S.A., New Zealand)
QUALITY SERVICE SINCE 1997
AAERI MEMBER
QEAC No. E334
: 1-10-3, Ashok Nagar, Hyderabad-20, INDIA
:91(40) 27628104, 27674007
:victoria.ashoknagar@gmail.com
://www.victoriaoverseas.com

ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

MAHESH KUMAR KOVURY
CELL 9885624338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MENS'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA

సంపుటి: 3 సంచిక: 323, పేజీలు - 08

శుక్రవారం, మార్చి 8, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

బీఎస్పీతో పొత్తు

బీఆర్ఎస్‌కు మేలేనా.?

- కేసీఆర్ మరో వ్యూహాత్మక తప్పిదం చేస్తున్నారా.?

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) కేసీఆర్ అపర రాజకీయ చాణక్యుడు. విజయాలు వచ్చినప్పుడల్లా ఆయనను అందరూ ఇలాగే పొగిడారు. కానీ ఓడిపోయిన తర్వాత ఆయన తీసుకుంటున్న నిర్ణయాలన్నీ ఇంత సిల్లీగా ఉంటున్నాయేంటి అనే అనిపిస్తున్నాయి. తాజాగా బీఎస్పీతో పొత్తు విషయంలో కేసీఆర్ చేసిన ప్రకటన కూడా ఇలాగే ఉంది. బీఎస్పీతో పొత్తు పెట్టుకుంటే బీఆర్ఎస్‌కు కలిసి వచ్చేదేమిటన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. నాగర్ కర్నూలు సిట్టింగ్ సీటును బీఎస్పీకి కేటాయిస్తున్నారు. ప్రతిగా బీఎస్పీ ద్వారా బీఆర్ఎస్‌కు ఎంత మేలు జరుగుతుందన్న దానిపై మాత్రం స్పష్టత లేదు.

హఠాత్తుగా బీఎస్పీతో పొత్తు ప్రకటన చేసిన కేసీఆర్

లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్-బీఎస్పీ కలిపి పోటీ చేయనున్నాయని కేసీఆర్, ఆర్ఎస్పీ ఇద్దరూ సంయుక్త ప్రకటన చేశారు. పొత్తుకు సంబంధించిన విధివిధానాలను త్వరలో వెల్లడిస్తామని నేతలిద్దరూ ప్రకటించారు. కేసీఆర్ ఆపరేషన్ తర్వాత రెస్ట్ తీసుకుంటున్న సమయంలోనే ఆయన లోక్‌సభ ఎన్నికలపై దృష్టి సారించారు. లోక్‌సభ ఎన్నికల్లో ముఖ్యంగా పెద్దపల్లి, నాగర్‌కర్నూల్, వరంగల్ ఎస్సీ రిజర్వ్ స్థానాలను కాంగ్రెస్, బీజేపీలకు దక్కకుండా చేయాలనే ప్రణాళిక రూపొందించుకున్నట్టు తెలుస్తోంది. నాగర్‌కర్నూల్ సిట్టింగ్ ఎంపీ రాములు బీఆర్ఎస్‌కు గుడ్‌బై చెప్పి తన తనయుడు భరత్ ప్రసాద్‌కు బీజేపీ టికెట్ ఇప్పించుకున్నారు. అక్కడ పొత్తులో భాగంగా ఆర్ఎస్పీని బరిలో దిగుతున్నారు. అలాగే పెద్దపల్లి నుంచి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పోటీ చేయడం దాదాపుగా ఖరారైనట్టే. ఈ నియోజకవర్గ పరిధిలోని రామగుండం, పెద్దపల్లి, ధర్మపురి, మంథని, చెన్నూర్, మంచిర్యాల, బెల్లంపల్లిలలో బీఆర్ఎస్ ఓటు బ్యాంకుకు తోడు ఎస్సీ మాదిగ సామాజికవర్గ ఓట్లు కీలకం కానున్నాయి. ఇక్కడ చెన్నూరు, బెల్లంపల్లి ఎస్సీ నియోజకవర్గాలు. బీఎస్పీ పొత్తు ద్వారా ఆ సీటును సునాయసంగా గెలుచుకోవాలన్నది కేసీఆర్ ఆలోచనగా చెబుతున్నారు. అక్కడ కాంగ్రెస్ పార్టీ నుంచి కాంగ్రెస్ ఎమ్మెల్యే వివేక్ తనయుడు వంశీ పోటీ చేస్తారని టాక్ వినిపిస్తున్నది. పార్టీ మారిన వెంకటేశ్‌నేతకు, వివేక్‌లకు ఇద్దరికీ ఆ సీటు గెలువడం ద్వారా షాక్ ఇవ్వాలని కేసీఆర్ యోచిస్తున్నారు.

రిజర్వుడ్ నియోజకవర్గాలపై కేసీఆర్ ఆశలు

అలాగే వరంగల్

6లో ▶

మీ హృదయాలను గెలిచేందుకు వచ్చాను

- ఆర్టికల్ 370 రద్దు తర్వాత తొలిసారిగా

శ్రీనగర్ (ప్రశ్న న్యూస్) జమ్మూ కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు తర్వాత తొలిసారిగా కశ్మీర్‌లో పర్యటించారు ప్రధాని మోదీ. ఇక్కడ పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. వికసిత్ భారత్-వికసిత్ జమ్మూ కశ్మీర్ కార్యక్రమం కింద రూ.64వేల కోట్లతో శ్రీనగర్‌లోని బక్షీ స్టేడియం వేదికగా అభివృద్ధి కార్యక్రమాలను ప్రధాని మోదీ ప్రారంభించారు. అనంతరం ఆయన బహిరంగ సభలో ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఎంతో ప్రేమానురాగాలు చూపించే శ్రీనగర్ ప్రజల మధ్య తాను ఉండటం ఎంతో సంతోషంగా ఉందని ప్రధాని మోదీ అన్నారు. రాష్ట్ర ప్రజల ప్రేమను గెలిచేందుకు తాను వచ్చినట్లు చెప్పారు. ఏవైతే అభివృద్ధి కార్యక్రమాలకు నాంది పలికామో వాటితో జమ్ము కశ్మీర్ రాష్ట్రం అభివృద్ధి వైపు

6లో ▶

ప్రత్యేక హోదా వస్తేనే

రాష్ట్రానికి న్యాయం

పార్టీ సమావేశంలో ఎమోషనల్ అయి కన్నీరు పెట్టుకున్న షర్మిల

అమరావతి (ప్రశ్న న్యూస్) ప్రత్యేకహోదా విషయంలో పదేళ్లుగా ప్రజల్ని రెండు పార్టీలు గొర్రెల్ని చేస్తున్నాయని ఏపీ పీసీసీ చీఫ్ షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతున్న సమయంలోనే భావోద్వేగానికి గురై కన్నీటి పర్యంతమయ్యారు. రాష్ట్రానికి అన్యాయం చేసి వెన్నుపోటు పొడిచిన వాళ్లకి అధికారం ఇచ్చారన్నారు. రాష్ట్రం అన్యాయం జరుగుతుందని గద్గద స్వరంతో కన్నీరు పెట్టుకున్నారు. హోదా కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల స్లోగన్ కాదని రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని ప్రశ్నించడం కోసం రాష్ట్రానికి న్యాయం చేయడం కోసమేనని స్పష్టం చేసారు. కాంగ్రెస్ పార్టీ అందుకే హోదా డిక్లరేషన్ ప్రకటించిందని స్పష్టం చేశారు. కల్యాణదుర్గం నియోజకవర్గం నుంచి పార్టీలో చేరడానికి వచ్చిన నేతలను

6లో ▶

100 కోట్లకు టానిక్ వైన్స్ ఎగనామం

- కదులుతున్న టానిక్ డొంక
- తెరపైకి అధికారుల పిల్లల పేర్లు

6లో ▶

వైఎస్సార్ చేయూత పంపిణీ ఉత్సవాలు

ఒక్కొక్కరికి రూ. 75000 ఆర్థిక సాయం

- ఏపీలో మహిళల అకౌంట్‌లలోకి డబ్బులు
- అనకాపల్లి జిల్లాలో సీఎం జగన్ పర్యటన
- వరుసగా నాలుగో విడత చేయూత నిధులు

అనకాపల్లి (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలను ప్రారంభించి ప్రజల గుండెల్లో ప్రత్యేక స్థానం సంపాదించారు. ముఖ్యంగా పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి , సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్ పాలన సాగించారు. అన్ని వర్గాల ప్రజలకు వివిధ పథకాల ద్వారా డబ్బులను అందిస్తూ వారి ఆర్థిక భరోసాకు చేయూత నిస్తున్నారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఆశయంతో వైఎస్సార్ చేయూతను తీసుకొచ్చి ఏటా వారి అకౌంట్లో డీబీటీ ద్వారా డబ్బులు జమ చేస్తున్నారు. తాజాగా అనకపల్లి పర్యటనలో ఉన్న సీఎం జగన్ వైఎస్సార్ చేయూత నాలుగో విడత నిధులను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన కీలక ప్రసంగం చేశారు. గురువారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అనకాపల్లి జిల్లాలో పర్యచింటారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చేయుత నాలుగో విడత నిధులను బటన్ నొక్కి సీఎం జగన్ విడుదల చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 45 నుంచి 60 ఏళ్ల మధ్య వయసు గల 26,98,931 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనార్టీ మహిళలకు ఈ పథకం కింద రూ.18,750 చొప్పున నగదు అందుకోనున్నారు.ఎస్సీ, ఎస్టీ,బీసీ మైనార్టీ కుటుంబాలు శాశ్వత జీవనోపాధి పొందేలా ప్రతి నెలా స్థిర ఆదాయం లభించేలా సీఎం జగన్ 2020 ఆగష్టు12 ఈ పథకాన్ని ప్రారంభించారు. ఇప్పటికే మూడు విడతల్లో ఈ నిధులను మహిళలకు అందించగా తాజాగా అనకాపల్లి పర్యటన సందర్భంగా నాలుగో విడుత నిధులను బటన్ నొక్కి విడుదల చేశారు.ఇక ఈ సందర్భంగా పిసినికాడ ప్రాంతంలో ఏర్పాటు చేసిన సభలో సీఎం జగన్

6లో ▶

రేవంత్ సర్కారు

ఐదేళ్లు ఉండాల్సిందే

- ప్రభుత్వాన్ని పడగొట్టే వాళ్లు కాంగ్రెస్ లోనే ఉన్నారు

కరీంనగర్ (ప్రశ్న న్యూస్) రేవంత్ సర్కారు ఐదేళ్లు నిక్షేపంగా ఉండాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆకాంక్షించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బయటి నుంచి ఎవరో కూల్చరని ప్రభుత్వాన్ని పడగొట్టే వారు ఆ పార్టీలోనే ఉన్నారంటూ ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. గురువారం కరీంనగర్ పార్లమెంట్ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్ సహా బీజేపీ నేత బండి సంజయ్ పైనా విమర్శలు గుప్పించారు. 'రేవంత్ రెడ్డి బీపీ పెంచుకోకు. నీ ప్రభుత్వాన్ని కూల్చం. ఐదేళ్లు నువ్వు అధికారంలో ఉండాలని కోరుకుంటాం. అప్పుడే వెలుగు చీకట్లకు తేడా తెలుస్తుంది. మీ ప్రభుత్వాన్ని కూల్చే ఖమ్మం, నల్గొండ మానవ బాంబులు మీ పార్టీలోనే ఉన్నాయి. నీకు ఫ్రస్టేషన్ ఎక్కువైంది. ఎన్నికలయ్యాక తమ ఎమ్మెల్యేలతో బీజేపీలో కలుస్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్ పై ఉన్న కోపాన్ని రైతులపై తీర్చుకుంటోంది. ఇంతకీ అబద్ధపు 420 హామీలు ఎప్పుడు అమలు చేస్తారు.?' అని కేటీఆర్ ప్రశ్నించారు.

7లో ▶

హైకోర్టులో రేవంత్ సర్కార్‌కు

ఎదురు దెబ్బ

- తెలంగాణ గవర్నర్ కోటా ఎమ్మెల్సీలు
- కీలక ఆదేశాలు జారీ చేసిన హైకోర్టు
- మళ్లీ నియామకం చేపట్టాలని ఆదేశం

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో ఎమ్మెల్సీల నియామకాలపై రాష్ట్ర ప్రభుత్వానికి ఎదురు దెబ్బ తగిలింది. శాసనమండలిలో గవర్నర్ కోటాలో ఇద్దరు సభ్యుల నియామకానికి సంబంధించి తీర్పును వెల్లడించింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నియమించిన దాసోజు శ్రవణ్,

ప్రజా ప్రయోజనాల కోసమే ఓ మెట్టు దిగాం

- కేంద్ర నిధుల కోసం కేటీఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేయాలి

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) బీఆర్ఎస్ హయాంలో ఎక్కడా అభివృద్ధి జరగలేదని గతంలో కేంద్రంతో గిల్లికజ్జాలు పెట్టుకుని ప్రజల సమస్యలు పక్కన పెట్టారని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. హైదరాబాద్ - రామగుండం రాజీవ్ రహదారిలో పరేడ్ గ్రౌండ్ నుంచి తూముకుంట వరకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి గురువారం అల్వాల్ సమీపంలో సీఎం శంకుస్థాపన చేశారు. గతంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఘర్షణతో ఈ ప్రాజెక్ట్ ఆలస్యమైందని.. తాము అధికారంలోకి రాగానే కేంద్రంతో మాట్లాడి సమస్య పరిష్కరించామని చెప్పారు. ప్రధాని మోదీ, రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ తో మాట్లాడిన తర్వాత గత ప్రభుత్వ వైఫల్యం తన దృష్టికి వచ్చిందని అన్నారు. 40 ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న సమస్యకు ప్రస్తుతం మోక్షం లభించిందని, ఈ కారిడార్ తో ఉత్తర తెలంగాణ అభివృద్ధి చెందుతుందని సీఎం వివరించారు. హైదరాబాద్ నగరానికి అంతర్జాతీయ గుర్తింపు తెచ్చింది కాంగ్రెస్సేనని దూరదృష్టితో నిర్ణయాలు తీసుకోవడం వల్లే నగరం అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.భూముల కేటాయింపు, చాంద్రాయణగుట్ట రక్షణ శాఖ భూముల లీజ్ రెన్యూవల్ చేయకుండా గత ప్రభుత్వం జాప్యం చేసిందని సీఎం రేవంత్ మండిపడ్డారు. తమ

6లో ▶

ప్రిజనరీ జగన్ విజన్ గురించి

మాట్లాడడం ఎనిమిదో వింత

- సీఎం జగన్ పై లోకేశ్ ఎద్దేవా

పెనుగొండ (ప్రశ్న న్యూస్) ప్రిజనరీ జగన్ విజన్ గురించి మాట్లాడుతున్నారని ప్రపంచంలో ఏడు వింతల్లో ఇది ఎనిమిదో వింత అని నారా లోకేశ్ ఎద్దేవా చేశారు. లక్ష కోట్లు దొబ్బేసి జైల్లో ఉండివచ్చిన వ్యక్తికి విజన్ ఉంటుందా అని లోకేశ్ ప్రశ్నించారు. మద్యం ద్వారా ఎలా సంపాదించాలి? క్వారీల్లో ఎలా డబ్బులు సంపాదించాలి. ఇసుకలో ఎలా డబ్బులు లేపేయాలో వారికి ఆలోచన ఉంటుందని అన్నారు. కానీ ఉత్తరాంధ్రకు వెళ్లిన తనకు విజన్ ఉంది అంటున్నాడని లోకేశ్ ఎద్దేవా చేశారు. పెనుగొండ శంఖారావం

6లో ▶

మీ అయ్యను తీసుకురా, నేను ఓడితే రాజకీయ సన్యాసమే

- బండి సంజయ్ తీవ్ర వ్యాఖ్యలు

కరీంనగర్ (ప్రశ్న న్యూస్) కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎవరేం చేశారో చర్చించేందుకు సిద్ధమా? అంటూ మాజీమంత్రి కేటీఆర్ విసిరిన సవాల్ ను బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ స్వీకరిస్తున్నట్లు ప్రకటించారు. కరీంనగర్ అభివృద్ధితోపాటు తాను చేసిన

6లో ▶

విద్యను అభ్యసించడంలో

పిల్లలపై ఒత్తిడి పెంచవద్దు

బోధన దృశ్య పరికరాల ద్వారా బోధించండి

పెద్దపల్లి జిల్లా విద్యాధికారి మాధవి

మంథని(ప్రశ్న న్యూస్) ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించడంలో పిల్లలపై ఒత్తిడి పెంచవద్దని పెద్దపల్లి జిల్లా డీఈవో డి.మాధవి అన్నారు. గురువారం రామగిరి మండలం రత్నాపూర్ ప్రభుత్వ పాఠశాలలో టి.ఎల్.ఎం కార్నివాల్ కార్యక్రమమును ఆమె వీక్షించారు. ముఖ్యంగా బోధన అభ్యాసక పరికరాలు, దృశ్య పరికరాల ద్వారా విద్యా సులువుగా గ్రహించి అర్థం చేసుకుంటారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో కల్పించిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన వారు ఎంతో పెద్ద స్థాయిలో ఉన్నారని అన్నారు. విద్యార్థులు తాము నేర్చుకున్న విద్యను బోధన పరికరాల ద్వారా అధికారుల ముందు ప్రదర్శించారు. మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు రూ.5 వేలు(బోధన పరికరాల), మాజీ హెచ్.ఎం కొప్పుల శ్రీపాద రావు రూ.3 వేలు (వై.ఫై) కొనుగోలుకు విరాళాలు ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను డీఈవో డి.మాధవి అభినందించారు. హెచ్.ఎం వెగొలపు సదానందం అధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎం.ఈ.వో పల్లెపాటి సంపత్ రావు, కాంప్లెక్స్ హెచ్.ఎం తూము శోభన్ రావు, నోడల్ అధికారి కొమురయ్య, షేక్, ఎంపీటీసీ దర్ముల రాజ సంపత్, మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు, మాజీ హెచ్.ఎం కొప్పుల శ్రీపాద రావు,మాజీ పాఠశాల విద్య కమిటీ చైర్మన్ నగునూరి శ్రీనివాస్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

కులం పేరుతో దూషిస్తూ పిడిగుద్దులు గుదిన వ్యక్తిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

మాలమహానాడు యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు దాడిగా నరేష్

మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) కులంపెరుతో దూషిస్తూ పిడిగుద్దులు గుదిన వ్యక్తిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని మాలమహానాడు యువజన సంఘం అధ్యక్షులు దాడిగా నరేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సాపూర్ మండలం పెద్దచింత కుంట గ్రామంలోని మల కులానికి చెందిన నర్సింలు గత కొన్ని రోజులుగా ఉపాధి మేట్ గా పనిచేస్తున్నారు. కొంతకాలంగా ఫీల్డ్ అసిస్టెంట్ లేకపోవడంతో గ్రామంలో సీనియర్ మేట్ గా రికార్డు చూస్తూ సహకరిస్తున్న నర్సింలు ను తన తల్లికి ఉపాధి కూలి డబ్బులు ఎందుకు రలేవని గ్రామంలోని అందరి ముందర పంచాయితీ కార్యాలయం వద్ద గల్లా పట్టుకొని పిడిగుద్దులు గుద్దుతూ లంజకొడకా నీ కులం ఎంత నువ్వు ఎంత ఎక్కడ చెప్పుకుంటవో చెప్పుకో పో అంటూ దుర్భాషలు అడుతు తిడుతూ కొట్టడం సరైనది కాదని అన్నారు. వెంటనే తిరుపతి విజయ్ కుమార్ పై చట్ట ప్రకారం ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. లేనింపక్షంలో దళిత సంఘాల అధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

ఏడుపాయల జాతరకు అన్నీ ఏర్పాట్లు పూర్తి

అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు రమేష్

మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) గురువారం ఏడుపాయల జాతర ఆవరణలో ఏర్పాట్లను అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు రమేష్ సంబంధిత శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడుపాయల జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లలో భక్తులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా శాఖలను సమన్వయం చేస్తూ సకల సౌకర్యాలు పూర్తి చేసినట్లు చెప్పారు.ఈ జాతరకు రాష్ట్రం నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి సైతం భక్తులు తండోప తండోలుగా తరలి వస్తారని. ప్రతి ఏడాది భక్తుల తాకిడి పెరుగుతూనే వుంది. ఇప్పటికే 07 లక్షలకు పైగా భక్తులు దుర్గ భవాని మాతను దర్శించుకొనున్నట్లు ప్రాథమిక అంచనా వేసామని అన్నారు. భక్తుల తాకిడికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అన్నీ ఏర్పాట్లు పూర్తిచేశామన్నారు సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించింది. జాతర నిర్వహణకు. త్రాగు నీరు, మరుగుదొడ్లు, అదనపు స్నాన ఘట్టాలు, , అంతర్గత రోడ్లు, వైద్యం, వసతి, పారిశుద్ధ్యం, నిరంతర విద్యుత్ సరఫరా, రహదారుల అభివృద్ధి , క్యూలైన్ ఏర్పాటు తదితర అనేక ఏర్పాట్లు గత జాతర అనుభవాలను పరిగణనలోకి తీసుకొని లోపాలను సరిదిద్దుకుంటు ఏర్పాట్లను విస్తృత పరిచారు. భక్తులకు సజావు దర్శనమే లక్ష్యంగా జిల్లా, రాష్ట్ర యత్రంగాలు ప్రత్యేక దృష్టి సారించి పక్కా ప్రణాళికతో జాతరకు ముందే అన్ని పనులు పూర్తి చేసి సిద్ధం చేశామని వివరించారుజాతరకులక్షల సంఖ్యలో బక్తులు వస్తున్న నేపథ్యంలో. పారిశుధ్యం పై జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. పారిశుధ్య నిర్వహణకు కార్మికులను ఎర్పాటు చేసిందన్నారుమేడారం లో శాంతి బద్రతల పరిరక్షణకు, జాతరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ పకడ్బందీ చర్యలు చేపట్టింది. వేల పోలీస్ సిబ్బందితో సిసి కెమెరాలు, జాతర పరిసర ప్రాంతాల్లో పార్కింగ్ స్థలాలను ఎర్పాటు చేసి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రమాదేవి ఆలయ కార్యనిర్వాహణాధికారి మోహన్ రెడ్డి చైర్మన్ బాలా గౌడ్, సంబంధిత ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పాతపట్నం వైకాపాలో వర్గపోరు

శ్రీకాకుళం శ్రీకాకుళం జిల్లా పాతపట్నం నియోజకవర్గం వైసిపి లో వర్గ పోరు మరోసారి బయట పడింది.. సిట్టింగ్ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ని అభ్యర్థి గా ప్రకటిస్తే ఓడిస్తాం అంటూ ద్వితీయ శ్రేణి నాయకులు స్పష్టం చేస్తున్నారు. పాతపట్నం నియోజక వర్గం లో వైసీపీ హ్యాట్రిక్ విజయం సాధించాలంటే స్థానిక అభ్యర్థి లోతుగెడ్డ తులసి వర ప్రసాద రావు ను బరిలో దింపాలని పలువురు వైఎస్ఆర్సీపీ నేతలు,కార్యకర్తలు అధిష్టానం కి సూచించారు..వైసీపీ అభ్యర్థి ప్రకటన బట్టి తమ నిర్ణయం ఉంటుందని డెడ్ లైన్ పెట్టారు.. నియోజక వర్గం లోని కొత్తూరు లో జగన్ ముద్దు, రెడ్డి శాంతి వద్దు అంటూ ప్రత్యేకం గా సమావేశం నిర్వహించారు... ఈ సమావేశానికి నియోజక వర్గంలో 163 గ్రామ పంచాయితీ ల్లో 322 బూత్ ల నుంచి పెద్ద ఎత్తున హాజరయ్యారు.. రెడ్డి శాంతి ని మార్చండి.. సరైన అభ్యర్థి ని ప్రకటించండి అంటూ వైఎస్ఆర్ సిపి జిల్లా కోశాధికారి లోతు గెడ్డ తులసి వర ప్రసాద రావు హితవు పలికారు.ఆమె పేరు చెబితే వ్యతిరేకత, పర్యటిస్తే నియోజక వర్గంలో గ్రామాలు తరిమి కొడుతున్నారనీ తెలిపారు..

నేతలు, కార్యకర్తలు, ప్రజలు అభిప్రాయానికి అనుగుణంగా నడుస్తా ఈ సందర్భం గా అని వైఎస్ఆర్ సిపి జిల్లా కోశాధికారి లోతు గెడ్డ తులసి వర ప్రసాద రావు స్పష్టం చేశారు..సొంత పార్టీ నేతలను,కార్యకర్తలను హింసించి పార్టీ కి మాయని మచ్చ లా మారిన శాసన సభ్యురాలు రెడ్డి శాంతి కి టికెట్ కేటాయించే దుస్సాహసం చేస్తారని ఎవరు అనుకోరని అభిప్రాయ పడ్డారు..ఆమెకే సీటు ఇస్తే తాము ఆమెను ఓడించేందుకు సిద్ధం అని పలువురు నేతలు తెలిపారు..

బూటకపు హామీలతో

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చారు

- శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయం ఎదుట బీఆర్ ఎస్ నాయకుల ఆందోళన
- ఎల్ఆర్ఎస్ ను ఖండిస్తూ శేరిలింగంపల్లి తహశీల్దార్ కు వినతిపత్రం అందజేశారు

శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) బీఆర్ ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఉచితంగా ఎల్ ఆర్ ఎస్ ను అమలు చేయాలని డిమాండ్ చేసిన కాంగ్రెస్ నాయకులు.. నేడు అధికారంలోకి రాగానే ఎల్ ఆర్ ఎస్ పేరున పేదలను దోచుకునేందుకు సిద్ధం అయ్యారని పేదల ప్రభుత్వం అంటే ఇదేనా అని ప్రశ్నించారు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ. ఎల్ ఆర్ ఎస్ ను ఉచితంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయం ఎదుట బీఆర్ ఎస్ నాయకులు, పార్టీ శ్రేణులతో కలిసి ఆందోళన నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేశారు.అనంతరం జోనల్ కార్యాలయంలో,తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. గత ఎన్నికలలో బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కటి కూడా పూర్తి స్థాయిలో అమలు పరచకుండా ప్రజలను మోసము చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఎల్ఆర్ఎస్ ను ఉచితంగా అమలు చేస్తానని చెప్పి ప్రజలను మభ్య పెట్టిన నాయకులు అధికారంలోకి రాగానే తన నైజాన్ని బయటపెట్టుకుందని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం మూడు నెలల్లోనే ఆదాయ మార్గాలపై దృష్టిపెట్టి ప్రజల నుంచి ముక్కు పిండి డబ్బులు వసూలు చేయడమే లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఈ క్రమంలోనే అధికారంలోకి రాకముందు ఉచితంగా ఎల్ఆర్ఎస్ ను అమలు చేస్తామని ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం నెలరోజుల వ్యవధిలోనే ఎల్ఆర్ఎస్ డబ్బులు చెల్లించాలంటూ గడువు విధిస్తూ ప్రజల నుంచి డబ్బులు వసూలు చేసేందుకు ప్రయత్నించడానీ బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధిగా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజలకు ఎన్నికల ముందు చెప్పినట్లుగా ఎల్ఆర్ఎస్ ను ఉచితంగా అమలుచేసి మాట నిలుపుకోవాలని ఎమ్మెల్యే గాంధీ డిమాండ్ చేశారు. లేదంటే ప్రభుత్వ తీరును ఎండగడుతూ బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధులుగా రాబోయే రోజుల్లో ప్రభుత్వ తీరును నిరసిస్తూ మరిన్ని ప్రజా ఉద్యమాలకు శ్రీకారం చుట్టాల్సివస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆయా డివిజన్ల కార్పొరేటర్లు,బీఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మహిళలును సంపూర్ణంగా ఆరోగ్యంగా ఉంచడమే లక్ష్యం: డాక్టర్ వసుంధర

పాలేరు(ప్రశ్న న్యూస్) అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం తీసుకొచ్చిన ఆరోగ్య మహిళ కార్యక్రమాలలో భాగంగా మహిళలను సంపూర్ణంగా ఆరోగ్యంగా ఉంచడమే మా లక్ష్యం అని సుబ్లేడ్ ప్రాథమిక వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ వసుంధర అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఇటీవల కాలంలో ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని ప్రారంభించినప్పటి నుండి ఇప్పటివరకు 25 ప్రత్యేక మహిళా శిబిరాలు ద్వారా 750 మంది మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించగా ఇద్దరు మహిళలకు క్యాన్సర్ వ్యాధి ఉన్నట్లు గుర్తించి వారికి హైదరాబాదులోని ఎం.ఎన్.జే ప్రత్యేక క్యాన్సర్ వైద్య నిపుణుల ద్వారా చికిత్స అందించడం జరిగింది ఇప్పటినుండి ప్రతి మంగళవారం గురువారం రోజుల్లో ఆరోగ్య మహిళ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక వైద్య పరీక్షలు చేయబడతాయని ప్రతి మహిళ ఆరోగ్య పరిరక్షణకై ఆరోగ్య మహిళ కార్యక్రమానికి సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. తద్వారా మహిళలకు పరీక్షలు నిర్వహించడం ద్వారా వ్యాధి ప్రాథమిక దశలోనే గుర్తించి వారికి మెరుగైన చికిత్స అందించడం ద్వారా పూర్తి సంపూర్ణ ఆరోగ్యంగా మారతారని ఆమె తెలిపారు ప్రతి కుటుంబంలో సమస్యలు ఉంటాయని కుటుంబ భారాన్ని మోస్తూ తమ ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించరాదని కోరుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

బీసీ బిడ్డ రవిచంద్రకే ఇవ్వాలని కేసీఆర్ ను కోరాం

- బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు

ఖమ్మం(ప్రశ్న న్యూస్) జిల్లాకు చెందిన బీసీ బిడ్డ వద్దిరాజు రవిచంద్ర కే రాజ్యసభ సీటు ఇచ్చి మరింతగా బీసీ లను ప్రోత్సహించాలని కేసీఆర్ ను కోరడం జరిగిందని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఖమ్మంలో గురువారం సాయంత్రం జరిగిన వద్దిరాజు రవిచంద్ర అభినందన , కృతజ్ఞత సభ లో నామ ముఖ్య అతిథిగా పాల్గొని రవిచంద్రను అభినందించారు.పలుమార్లు కేసీఆర్ వద్ద రవిచంద్ర పేరు ప్రస్తావించిన ఫలితంగా రవిచంద్రను రెండోసారి కూడా రాజ్యసభ కు ఎంపిక చేయడం బీసీలకు దక్కిన అరుదైన గౌరవమని అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తనను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే అన్నదమ్ముల్లా అండగా ఉండి పార్లమెంట్ లో జిల్లా ప్రజల వాణిని మరింత బలంగా వినిపిస్తామని చెప్పారు. ఖచ్చితంగా భారీ మెజారిటీతో గెలుస్తాననే నమ్మకం విశ్వాసం ఉందన్నారు. ప్రజల గుండెల్లో కేసీఆర్ , బీఆర్ఎస్ పార్టీ బలంగా ఉందని, కనుక ప్రజల మద్దతు నాకే ఉందని ధీమా వ్యక్తం చేశారు. పార్లమెంట్ లో తెలంగాణా బిల్లు సందర్భంగా తెలంగాణా బిడ్డగా తన మొదటి ఓటు వేశానని, ఇందుకు కేసీఆరే సాక్ష్యమని తెలిపారు. ఈ సందర్భంగా నామ, రవిచంద్రను శాలువతో ఘనంగా సన్మానించి, అభినందించారు. ఎమ్మెల్సీ తాతా మధు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఓబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ తాదూరి శ్రీనివాస్, స్పోర్ట్స్ ఆథార్టీ చైర్మన్ ఆంజనేయులు గౌడ్, తెలంగాణా ఉద్యమ జేఏసీ చైర్మెన్ తన్నీరు వెంకటేశం, గొర్రెలు, మేకలు అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య, సంఘం అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్ పుట్టం పురుషోత్తం, సంఘం జిల్లా అధ్యక్షులు పారా నాగేశ్వరరావు, గ్రానైట్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉప్పల వెంకట రమణ, బీఆర్ ఎస్ సీనియర్ నాయకుడు బొమ్మెర రామూర్తి, మాజీ ఎమ్మెల్యే లు బాణోత్ మదన్‌లాల్, హరిప్రియ, చంద్రావతి, జెడ్పీ ఛైర్మన్ లింగాల కమలరాజు, తాటి వెంకటేశ్వర్లు, కొండబాల కోటేశ్వరరావు, మాజీ డీసీసీబీ అధ్యక్షులు కూరకుల నాగభూషణం,జల వనరుల అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వి. ప్రకాష్, బీసీ కమీషన్ తొలి సభ్యులు, సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరి గౌరి శంకర్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్, మానవతా రాయ్ , బచ్చు విజయకుమార్, మేయర్ పునుకొల్లు నీరజ తో పాటు వివిధ మండల పార్టీ అధ్యక్షులు, ఎంపిపీలు, జెడ్పీటీసీ,ఎంపిటీసీలు తదితరులు పాల్గొన్నారు.

అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ చేతుల మీదుగా

తెలంగాణ ఉద్యోగుల సంఘం డైరీ ఆవిష్కరణ

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ అసెంబ్లీ కమిటీ హాల్లో, తెలంగాణ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో చైర్మన్ ఎ.పద్మాచారి అధ్యక్షతన, అధ్యక్షులు మఠం రవీందర్ కుమార్ ఆహ్వానంతో అట్టహాసంగా జరిగినంటువంటి తెలంగాణ డైరీ 2024 ఆవిష్కరణ కార్యక్రమానికి తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ప్రో. కోదండరామ్, డి.సుధాకర్ (మాజీ మెంబర్ ఏపిపీఎస్సీ) ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ నేపథ్యంలో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తెలంగాణ డైరీని ఆవిష్కరించి, సంఘ సభ్యులందరికీ డైరీని అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యోగ సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యోగుల సంఘం చైర్మన్ ఎ.పద్మాచారి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యోగుల సంఘం డైరీ అవిష్కరణకు విచ్చేసిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ తెలంగాణ డైరీ యొక్క ప్రాముఖ్యతను వివరించారు.తెలంగాణ ఉద్యమానికి దశా, దిశ నిర్దేశం చేసిన డైరీ తెలంగాణ డైరీ అంటూ కొనియాడారు.ఈ డైరీ రాజకీయ డైరీ, ఉద్యోగ, నిరుద్యోగుల డైరీ అన్నారు.ఈ డైరీ గురించి ఉద్యోగులు మరియు ఉద్యమకారులు ప్రతీ జనవరి లో ఈ డైరీ ఎప్పుడోస్తుందాని ఎదురుచూస్తారన్నారు.ఈ డైరీలోని సమాచారం మనకు జరిగిన అన్యాయాలను, ప్రజల వద్దకు తీసుకెళ్లి ప్రజలలో ఉద్యమ స్ఫూర్తిని కలిగించి విద్యార్థులను, వ్యవసాయదారులను, నిరక్షరాస్యులను, నిరుద్యోగులను, మహిళలను, వివిధ ప్రజా సంఘాలను ఉద్యమం వైపు నడిపించిందన్నారు.గిరిగిలాని కమిషన్ రిపోర్ట్, ఫస్ట్ హౌస్ కమిటీ చైర్మన్ రేవూరి ప్రకాష్ రెడ్డి మరియు రెండవ హౌస్ కమిటీ చైర్మన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, చీఫ్ సెక్రెటరీ స్టాండింగ్ కమిటీ ఆధ్వర్యంలో ఉద్యోగ సమస్యలపై ప్రతీ వారం చర్చలు జరిపి, తెలంగాణ ఉద్యోగుల మరియు నిరుద్యోగుల పట్ల జరుగుతున్న వివక్షను ప్రభుత్వ మరియు ప్రజల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు.తెలంగాణ ఉద్యోగుల సంఘంగా, తెలంగాణ విద్యావంతుల వేదిక, తెలంగాణ ఉద్యోగుల జే ఏ సి, తెలంగాణ రాజకీయ జెఎసి లో క్రియాశీలక పాత్ర పోషించిన ప్రథమ సంఘం మా తెలంగాణ ఉద్యోగుల సంఘమని తెలియజేశారు.ప్రణబ్ ముఖర్జీ కమిటీ, శ్రీకృష్ణ కమిటీలకు తెలంగాణ ప్రజల యొక్క ప్రత్యేక తెలంగాణ అవశ్యకతను వివరిస్తూ నివేదికలు సమర్పించిన సంఘం తెలంగాణ ఉద్యోగుల సంఘం అన్నారు.తెలంగాణ ఏర్పడిన తర్వాత నిధులు, నియామకాలు మరియు పంపకాలలో ముఖ్య భూమిక పోషించిన సంఘం తెలంగాణ ఉద్యోగుల సంఘం అన్నారు.ఇట్టి చరిత్ర కలిగిన తెలంగాణ డైరీ 2004 వ సంవత్సరం నుండి 2024 వరకు నిరంతరంగా అవిష్కరించబడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ సి.హెచ్. హరీష్ కుమార్ రెడ్డి, వి.సురేందర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ, కృష్ణమూర్తి డైరీ కమిటీ చైర్మన్, ఎస్. శ్రీనివాస్, ఫైనాన్స్ సెక్రెటరీ, జక్కోజు వెంకటేష్, వి.కృష్ణ, ఎన్. నర్సింగ్ రావ్, సిటీ ప్రసిడెంట్, డా. శంకర్ భూక్యా, డా. షరీఫ్, జీ.పద్మా తో పాటు, వివిధ జిల్లా మరియు వివిధ శాఖాధిపతుల అధ్యక్ష, కార్యదర్శులు మరియు సచివాలయ ఉద్యోగులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సంఘానికి ముఖ్య సలహా దారుగా ఉన్న పవన్ కుమార్ గౌడ్ గత స్మృతులను నెమరేసుకుంటూ, ఈ డైరీ ఆవిష్కరణలో సుదీర్ఘంగా భాగస్వాములైన మరియు పాల్గొంటున్న సంఘ సభ్యులందరికీ మరియు ముఖ్య అతిథులుగా హాజరైన ఉద్యోగులందరికీ పేరు పేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

వైద్య రంగంతో పాటు సామజిక రంగంలో మహిళ డాక్టర్లు ముందుండాలి

- డిగ్నిటీ డ్రైవ్ ఫౌండర్ రేణీ గ్రేస్

శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) వైద్య రంగంతో పాటుగా, సామజిక చైతన్య రంగంలో కూడా మహిళ డాక్టర్లు కూడా తమ వంతు పాత్ర పోషించాలని డిగ్నిటీ డ్రైవ్ ఫౌండర్ రేణీ గ్రేస్ కోరారు.మహిళ

డాక్టర్స్ క్రికెట్ లీగ్ కు ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె ఈ సందర్భంగా మాట్లాడుతూ..నిత్యం బిజీ గా గడిపే మహిళ డాక్టర్లు క్రికెట్ ఆడడం మంచి పరిణామమన్నారు. పురుషులతో సమానంగా క్రికెట్ లో రాణించడం పట్ల ఆమె ఆనందం వ్యక్తం చేసారు.సుమారు 50పైగా మహిళ డాక్టర్లు పాల్గొన్న ఈ క్రికెట్ లీగ్ లో నాలుగు టీం లు పాల్గొన్నాయి.అందులో విజేత చెన్నమ్మ చాలెంజర్స్ నిలువగా రన్నర్స్ గా తార టైటన్స్ నిలిచారు. విజేతలకు కు రేణీ గ్రేస్ తోపాటు అర్చన సురేష్ చేతుల మీదుగా బహుమతులు అందచేశారు.

రెండు రోడ్డు ప్రమాదాలు..ఒకరు మృతి

నంద్యాల నంద్యాల జిల్లా, ఆత్మకూరు పరిధిలో రెండు వేరు వేరు రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. ఆత్మకూరు మండలం, నల్లమల అడవి ప్రాంతంలోని బైర్లుటి సమీపంలో మోటార్ సైకిల్ పై వెళ్తున్న ఓ వ్యక్తి ని బొలెరో వాహనం ఢీకొనగా బైక్ పై వెళుతున్న ఉగన్న అనే 32 సంవత్సరాల యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. మరో వ్యక్తి కరివేన గ్రామ సమీపంలో బైక్ పై వెళుతుండగా అదుపుతప్పి కింద పడిపోవడంతో తలకు తీవ్ర గాయాల య్యాయి. గాయపడిన వ్యక్తిని మెరుగైన వైద్యం కోసం కర్నూల్ ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు. బైర్లుటి దగ్గర మృతి చెందిన వ్యక్తి కర్నూలు జిల్లా కల్లూరు మండలం పందిపాడు వాసిగా పోలీసులు గుర్తించారు. ఈ ఘటనాలపై ఆత్మకూరు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు

సంపాదకీయం

ఎన్నికల నిర్వహణ కత్తిమీద సామే

దేశంలో సార్వత్రిక ఎన్నికలకు సమయం ఆసన్నమవుతోంది. మార్చి రెండో వారంలో షెడ్యూల్ ప్రకటించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం కసరత్తు చేస్తోంది. ఇప్పటికే ఏర్పాట్లు పూర్తయ్యాయని సీఈసీ ప్రకటించింది. లోక్‌సభ ఎన్నికలకు షెడ్యూలు ఎప్పుడు వెలువడుతుందోనని అన్ని పార్టీలు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నాయి. సెకండ్ వీక్‌లో ఎప్పుడైనా రిలీజ్ కావచ్చనే అంచనాతో ఉన్నాయి.ఈ నేపథ్యంలో మార్చి 13న షెడ్యూల్ ప్రకటించే సూచనలు కనిపిస్తున్నాయి. ఏప్రిల్‌లో ఎన్నికలు నిర్వహించి మే నెల చివరి వారంలో ఫలితాలు వెల్లడించే అవకాశం ఉంది.ప్రధాని నరేంద్రమోదీ ప్రస్తుతం రాష్ట్రాల పర్యటనలో ఉన్నారు. పది రోజుల్లో 12 రాష్ట్రాల్లో పర్యటన షెడ్యూల్ ఖారారైంది. 29కిపైగా సభల్లో ప్రసంగించనున్నారు. ఈనెల 13న పర్యటన ముగుస్తుంది. అదే రోజు ఎన్నికల షెడ్యూల్ వచ్చే అవకాశ ఉంది.పార్లమెంటు ఎన్నికలతోపాటు దేశంలోని వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నిలకకు ఎన్నికల సంఘం ఏర్పాటు చేసింది. ఇక షెడ్యూల్ ప్రకటించడమే తరువాయి. మోదీ రాష్ట్రాల పర్యటన కోసమే ఈసీ షెడ్యూల్ ప్రకటించడం లేదని తెలుస్తోంది. 2019లో మార్చి 10న షెడ్యూల్ ప్రకటించిన ఈసీ ఏప్రిల్ 11 నుంచి 19 మధ్య ఏడు దశల్లో ఎన్నికలు నిర్వహించింది. మే 23న ఫలితాలు ప్రకటించింది. ఈసారి కూడా దాదాపుగా అదే షెడ్యూల్ ఉండే అవకాశం ఉంది. మార్చి రెండో వారంలో షెడ్యూల్ ఇచ్చి మే చివరి వారంలో ఫలితాలు ప్రకటిస్తుందని తెలుస్తోంది 6 నుంచి 8 దశల్లో ఎన్నికలు జరుగుతాయని సమాచారం.ఇక తెలంగాణలో మూడు ప్రధాన పార్టీలు లోక్‌సభ ఎన్నికలకు సమాయత్తం అవుతున్నాయి. నీ ఈ నెల 11న ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్, ఇద్దరు కమిషనర్లు, పలువురు అధికారులు అన్ని రాష్ట్రాల్లోని సీఈఓలు, సెంట్రల్ ఎలక్షన్ అబ్జర్వర్లతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. లోక్‌సభ ఎన్నికల నిర్వహణకు సంబంధించి కొన్ని సూచనలు, ఆదేశాలు ఇవ్వనున్నారు. దీంతో అప్పటివరకూ షెడ్యూలు విడుదల చేసే అవకాశం లేకుండా పోయింది. దీనికి తోడు ఈ నెల 13న ప్రధాని మోడీ జమ్ము కశ్మీర్ పర్యటన ఉన్నందున అది ముగిసిన తర్వాతనే షెడ్యూలు విడుదలయ్యే అవకాశమున్నది. లోక్‌సభ ఎన్నికలతో పాటే జమ్ము కశ్మీర్ అసెంబ్లీకి కూడా ఎన్నికలు నిర్వహించాలని ఈసీ భావిస్తున్నది.అన్ని రాష్ట్రాల్లో ఇప్పటికే కేంద్ర ఎన్నికల సంఘం సెంట్రల్ ఎలక్షన్ అబ్జర్వర్లను ఖరారు చేసింది. ఆయా రాష్ట్రాల్లోని సీఈఓ (చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్) ఆఫీసుల్లో పనిచేస్తున్న సీఈఓ, అదనపు సీఈఓలు, డిప్యూటీ సీఈఓలు, ఎలక్షన్ కమిషన్ తరపున పనిచేస్తున్నవారికి 'బ్రీఫింగ్ మీటింగ్' నిర్వహించేందుకు ముహూర్తాన్ని ఖరారు చేసింది. ఈ నెల 11న ఉదయం 9.00 గంటల నుంచే ఇది జరుగుతుందంటూ ఆయా రాష్ట్రాల తరపున హాజరుకావాల్సిన అధికారుల (ఐఏఎస్, ఐపీఎస్) జాబితాను పంపింది. ఆ ప్రకారం తెలంగాణ నుంచి 2012-15 మధ్య బ్యాచ్‌లకు చెందిన 13 మంది ఐఏఎస్ అధికారులు హాజరు కావాల్సిందిగా సర్క్యులర్ పంపింది. దీనికి తోడు పలువురు ఐపీఎస్ అధికారుల లిస్టును కూడా పంపింది. వీరంతా ఫిజికల్‌గా ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగే మీటింగ్‌కు హాజరుకానున్నారు.సీఈఓ, అదనపు సీఈఓ, డిప్యూటీ సీఈఓ లాంటి సీనియర్ బ్యూరోక్రాట్లు వీడియో కాన్ఫరెన్సు ద్వారా ఈ సమావేశంలో పాల్గొంటున్నారు. సాయంత్రం వరకూ ఇది కొనసాగనున్నందున ఈసీ నుంచి సూచనలు ఇవ్వడంతో పాటు ఆయా రాష్ట్రాల్లోని కొన్ని ప్రత్యేక పరిస్థితులకు అనుగుణంగా అదనపు జాగ్రత్తలపైనా స్పష్టత రానున్నది. ప్రధాని జమ్ము కశ్మీర్ టూర్ ముగిసిన తర్వాత మాత్రమే షెడ్యూలు విడుదల చేయడానికి అవకాశం ఉన్నట్లు ఈసీ వర్గాల సమాచారం.మార్చి 13వ తేదీ తర్వాత కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించే అవకాశం ఉంది. ఆ లోపు రాష్ట్రాల్లో ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన పనులు పూర్తి కావాలని స్పష్టం చేశాను. వచ్చే లోక్ సభ ఎన్నికల్లో 97 కోట్ల మంది ఓటర్లు ఓటు వేస్తారు. లోక్ సభ ఎన్నికలతోపాటు ఆంధ్రప్రదేశ్, సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్, ఒడిశా రాష్ట్రాలకు అసెంబ్లీ ఎన్నికలు ఉంటాయి. లోక్ సభ ఎన్నికలతో అసెంబ్లీ ఎన్నికల తేదీలను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించనుంది అని' జమ్ము కశ్మీర్ ఎన్నికల అధికారి పీకే పోల్ వెల్లడించారు.త్తరప్రదేశ్, బీహార్, పశ్చిమ బెంగాల్, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ సహా 18కు పైగా రాష్ట్రాల్లో పర్యటించిన కమిషన్ విద్వేషపూరిత ప్రసంగాలు, ఉచితాలు, ఎన్నికల ఖర్చులకు వ్యతిరేకంగా అధికారులను హెచ్చరించారు. అత్యధిక లోక్‌సభ స్థానాలున్న రాష్ట్రమైన యూపీని సందర్శించిన ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్.. ఏదైనా అక్రమాలు జరిగితే, జిల్లా మేజిస్ట్రేట్, సీనియర్ పోలీసు సూపరింటెండెంట్ లేదా పోలీసు సూపరింటెండెంట్ బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ఇంతకు ముందు కూడా కమిషన్ సందర్శించిన రాష్ట్రాల పరిపాలనా, పోలీసు అధికారులతో జరిగిన సమావేశంలో ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన వైఖరి అవలంబించాలని కోరింది,గత లోక్‌సభ ఎన్నికల్లో ఉల్లంఘనల రికార్డు ఆధారంగా జిల్లా మేజిస్ట్రేట్లు, సీనియర్ పోలీసు అధికారులు కూడా అప్రమత్తంగా ఉండాలని కోరారు. లోక్‌సభ ఎన్నికలు, అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రవర్తనా నియమావళిని స్పష్టంగా ఉల్లంఘించిన వివిధ రాష్ట్రాల్లోని జిల్లాలను కమిషన్ గుర్తించింది. అయితే ఈ వ్యవహారం కమిషన్‌కు చేరడంతోనే చర్యలు తీసుకున్నారు. అందువల్ల నిర్లక్ష్యంగా, బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవడంలో నిమిషం కూడా జాప్యం జరగదని అధికారులతో జరిగిన సమావేశంలో కమిషన్ స్పష్టం చేసింది. అయితే ప్రధాన కేసుల్లో ముందుగా కమిషన్‌కు సమాచారం అందించి, ఆ తర్వాతే అధికారులపై ఎవరూ ఒత్తిడి తీసుకురాకుండా చర్యలు తీసుకుంటారు

అవనిలో సగం ఆకాశంలో సగం

ఉమెన్స్ డే ప్రత్యేకం

ప్రతి సంవత్సరం మార్చి 8 న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహిస్తారు. అవనిలో సగం ఆకాశంలో సగం అంటు వారిని మహిళా సాధికారత దిశగా తీసుకెళ్లడానికి ఉమెన్స్ డే ను మొదలుపెట్టారు. ప్రతి ఏడాది ఏదైనా ఒక అంశాన్ని తీసుకొని అందులో మహిళలు విజయం సాధించేలా అవగాహన కల్పిస్తారు. మహిళలు రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాల్లో స్వావలంబన సాధించేలా వారి హక్కుల గురించి అవగాహన కల్పించేలా ఈ వేడుకను జరుపుకుంటారు. ఈ ఏడాది అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని "ఇన్‌స్పైర్ ఇన్‌క్లూజన్" అనే థీమ్‌తో నిర్వహిస్తున్నారు.

"ఇన్‌స్పైర్ ఇన్‌క్లూజన్"

అంటే విభిన్న నేపథ్యాల నుంచి వచ్చిన మహిళలను గౌరవించి వారు ఎలా విజయం సాధించారు అనే విషయాలు తెలుసుకోవడం, రాజకీయాలు, వ్యాపారం మొదలైన రంగాల పట్ల వారి అభిప్రాయాలను తెలుసుకొని అవగహన కల్పించడం దీని ఉద్దేశ్యం. అంతర్జాతీయ మహిళా దినోత్సవం మహిళల విజయాలను జరుపుకోవడానికి, లింగ సమానత్వం కోసం పిలుపునిచ్చే రోజు. వివిధ రంగాలలో మహిళలు చేస్తున్న సేవలను గుర్తించి, వారి హక్కులు, సాధికారత కోసం మద్దతునిచ్చే రోజు.

అంతర్జాతీయ మహిళాదినోత్సవం పుట్టుక

అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్మిక ఉద్యమం నుంచి పుట్టుకొచ్చింది. దాదాపు శతాబ్దానికి ముందు నుంచే ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రజలు మార్చి 8న మహిళలకు ప్రత్యేకమైన రోజుగా గుర్తించి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుతున్నారు. 1908లో తక్కువ పని గంటలు, మెరుగైన జీతం, ఓటు వేసే హక్కు కోసం యూఎస్ లోని న్యూ యార్క్ సిటీలో 15 వేలమంది మహిళలు ప్రదర్శన చేశారు. నాడు మహిళల డిమాండ్లను దృష్టిలో పెట్టుకుని అమెరికాలోని సోషలిస్టు పార్టీ 1909వ సంవత్సరంలో జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రకటించింది.

ఐక్యరాజ్యసమితి గుర్తింపు

ప్రతి ఏటా మార్చ్ 8న అమెరికాలో జాతీయ మహిళా దినోత్సవంగా ప్రకటించడంతో అంతర్జాతీయంగా కూడా మహిళా దినోత్సవాన్ని నిర్వహించాలని ఆలోచన వచ్చింది. క్లారా జెట్కిన్ అనే ఒక మహిళ 17 దేశాల ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆఫ్ వర్కింగ్ ఉమెన్స్ సదస్సులో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించాలని ప్రతిపాదన చేయగా దానికి కాన్ఫరెన్స్ కు వచ్చిన అన్ని దేశాల మద్దతు లభించింది. అప్పటి నుంచి అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటున్నారు. అయితే 1975వ సంవత్సరంలో ఐక్యరాజ్యసమితి గుర్తించి ప్రతి ఏటా ఘనంగా అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని నిర్వహిస్తుంది.

రవికుమార్.సంతోజు
బడంగ్ పేట్

మనిషిని దైవానికి దగ్గర చేసే సాధనే శివరాత్రి పరమార్థం



శివరాత్రి ఓ పండుగ మాత్రమే కాదు. సరదాగా కాలక్షేపం చేసే సమయం అంతకన్న కాదు. మనిషిని దైవానికి దగ్గర చేసే సాధన. అందుకే మిగతా పండుగల్లా పిండి వంటలు ఉండవు. ఈ రోజు సర్వాంతర్యామి అయిన పరమేశ్వరునిపై మనస్సును లగ్నంచేసి శరీరాన్ని నిరాహారంగా ఉంచే ఉపవాసంతో జాగరణ చేస్తారు.

శివరాత్రి ప్రత్యేకత

కొన్ని వేల సంవత్సరాల నుండే శివరాత్రి పర్వదినాన్ని ఆచరిస్తున్న సందర్భాలు చరిత్రలో కనిపిస్తాయి. శివరాత్రి పర్వదినం వెనుక రకరకాల పురాణగాథలు ఉన్నాయి. వాటిలో ముఖ్యమైనది శివరాత్రి రోజున పరమేశ్వరుడు లింగరూపంలో ఉద్భవించాడనే ఐతిహ్యం. బ్రహ్మ విష్ణువులకు తమలో ఎవరు గొప్ప అనే వివాదం చెలరేగినప్పుడు, శివుడు ఒక లింగరూపంలో ఏర్పడ్డాడట. తన ఆద్యంతాలను ఎవరైతే కనుగొంటారో వాళ్లే, గొప్ప అని చెప్పాడట. సహజంగానే ఈ సమస్యను ఎవరు పరిష్కరించ లేకపోయారు. పోలికలు, పరిమితులకు అతీతమైన దైవత్వం గురించి లోకానికి చాటిచెప్పడమే లింగోద్భవం ఉద్దేశంగా చెబుతారు. ఈ గాథలో మరో ఆధ్యాత్మిక కోణం ఉంది. కొంతమంది పరమాత్మను నిరాకారునిగాను, మరికొందరు సాకార రూపంలోను ధ్యానిస్తుంటారు. అనంతమైన లింగరూపంలో ఉద్భవించిన శివుడు తాను సర్వవ్యాపినని తేల్చిచెప్పాడు. ఈ విశ్వంలో ఆది, అంతం లేదు కాబట్టి అందులో ప్రతి చోటు ముఖ్యభాగంగా (సెంటర్ అప్ యూనివర్స్) గా శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. దీనిలో దైవం అనే భావన కూడా అంతే. ఎలా అనుకుంటే అలాగే, ఎక్కడ చూడదల్చుకుంటే అక్కడే శివరాత్రి నాటి అర్ధరాత్రి వేళను లింగోద్భవ కాలంగా భావించి ఆ సమయంలో విశేష అభిషేకాలు. పూజలు చేస్తుంటారు. శివపార్వతుల కళ్యాణం జరిగింది కూడా ఈ రోజే అన్నది మరో గాథ. శివుడు పురుషుడు, పార్వతి ప్రకృతికి ప్రతీక. యోగశాస్త్రంలో ప్రాణి, జీవం రెండు కలిసి ఉన్నప్పుడే సృష్టి ముందుకు నడుస్తుంది. శివపార్వతులు, అర్ధనారీశ్వర రూపంలో కనిపించడం వెనుక ఉన్న తత్వం ఇదే. శివరాత్రి పండుగ యావత్తు మనఃప్రధానంగా సాగుతుంది. బాహ్యమైన ఖర్చులు, ఆడంబరాలతో పనిలేదు. విభూదే అలంకారం, బిల్వపత్రాల అర్చన, నీటితో అభిషేకం. పరమ శివున్ని ఆరాధించేందుకు ఇంతకంటే సులభమైన క్రతువు మరొకటి లేదు. అందుకే ఈ శివరాత్రి సందర్భాన్ని సద్వినియోగం చేసుకొని ఉపవాసం, జాగరణ, అభిషేకాలతో ఆ భక్త సులభుని అనుగ్రహాన్ని పొందవచ్చు.

శివరాత్రి రోజు ఏం చేయాలి

ఓ వేటగాడు అడవి నుండి ప్రయాణిస్తు దారితప్పి పోయాడు. రోజంతా తిండి లేక కడుపు నకనకలాడిపోతోంది. ఆ రాత్రి తలదాచుకునే చోటు లేక, ఓ చెట్టు ఎక్కి కూర్చున్నాడు. ఓ పక్క ఆకలి, మరోపక్క క్రూరమృగాల భయం. ఏం చేయాలో తోచని స్థితిలో తన చుట్టు ఉన్న ఆకులు తెంపి కింద పడేయడం మొదలుపెట్టాడు. అలా రాత్రంతా నిద్ర లేకుండానే గడిపాడు. మర్నాడు ఉదయమే ఇంటికి వెళ్లేసరికి, భార్య ఆందోళనతో ఎదురు వచ్చింది. తన భర్తకి ఏమయ్యిందా అనే ఆతృతతో తను కూడా నిద్రపోలేదు. ఆశ్చర్యం. వాళ్లిద్దరు చనిపోయిన తర్వాత శివసన్నిధికి చేరుకున్నారు. కారణం ఆ వేటగాడు జాగరణ చేసిన రోజు మహాశివరాత్రి. తను తెంపి కింద పడేసినవి బిల్వ పత్రాలు. ఆ చెట్టు కింద ఉన్నది సాక్షాత్తు శివలింగం. ఇలాంటి ఐతిహ్యాలు వినడానికి కాస్త అతిశయోక్తిగా తోచవచ్చు. కానీ భగవంతుడు తల్చుకుంటే మన కర్మఫలం అంతా కూడా గడ్డిపోచల దగ్ధం అయిపోతుంది. సాక్షాత్తు రమణమహర్షి వంటి పెద్దలు చెప్పిన మాటే ఇది. కొంత పూర్వజన్మ సుకృతంతోడై ఉండవచ్చు. ఈ కథను చెప్పుకోవడానికి కారణం శివరాత్రి రోజు మనసుని పరమేశ్వరుని మీద లగ్నం చేసి, పెద్దలు సూచించిన పద్ధతులను పాటిస్తే ఎవరైనా ఆయన అనుగ్రహాన్ని పొందగలరని గుర్తుచేసుకోవడమే.మాఘమాసంలో కృష్ణపక్ష చతుర్దశి నాడు వచ్చే శివరాత్రికి ఉపవాస దీక్ష చేయాలనేది ఆచారం. ఆరోగ్యపరమైన సమస్యలు లేనివారు ఈ విధిని ఆచరించవచ్చు. ఆకలిని తట్టుకోలేనివారు పండ్లు, పాలతో (ఉడికించని పదార్థాలు) ఉపవాసం చేయవచ్చు. త్రయోదశి రాత్రి నుంచే ఈ ఉపవాసం మొదలుపెట్టి, శివరాత్రి ఉదయాన్నే తలార స్నానం చేసి శివాలయాన్ని దర్శించుకోవాలి. ఆ రోజంతా ఉపవాసాన్ని కొనసాగిస్తు, రాత్రివేళ జాగరణ చేయాలి.జాగరణ సమయంలో లౌకికమైన విషయాల గురించి చర్చ, కాలక్షేపం కాకుండా శివధ్యానం, శివనామస్మరణతోనే కాలం గడపాలన్నది పెద్దలు సూచన. ఆ రాత్రివేళ ముఖ్యంగా అర్ధరాత్రి సమయంలోని లింగోద్భవ సమయంలో శివుని అభిషేకించాలి. శివుని త్రిశూలాన్ని పోలి ఉండే అరుదైన బిల్వపత్రాలతో ఆయన్ను పూజించాలి. బిల్వపత్రాలు ఎలాంటి వాతావరణాన్నయినా తట్టుకుని మనుగడ సాగిస్తాయని చెబుతారు. పైగా తులసి తర్వాత ఆ స్థాయి ఔషధ విలువలు ఉన్న పత్రం ఇదే. అంతేకాక చీకటిలో ఉండే శివాలయాల్లో ఎలాంటి సూక్ష్మక్రిములు దరిచేరకుండా చేయగల యాంటీఫంగల్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉన్న పత్రం ఇది. శివరాత్రి జాగరణ తర్వాత మర్నాడు ఉదయం వేళ పరమేశ్వరుని ధ్యానిస్తు ఉపవాసాన్ని విరమించుకోవాలి. మొత్తానికి ఉపవాసం, జాగరణ, శివనామస్మరణ, అభిషేకం, బిల్వపత్రాలతో అర్చన ఈ అయిదింటితో పరమేశ్వరున్ని ప్రసన్నం చేసుకోవాలి.

రవికుమార్. సంతోజు బడంగ్ పేట్

మహిళా సాధికారిత టిడిపి తోనే సాధ్యం

- మహిళా పక్ష పాతి చంద్రబాబు నాయుడు
- తిరుపతి పార్లమెంటు తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి శ్రావణి రెడ్డి

గూడూరు (ప్రశ్న న్యూస్) రాష్ట్రంలో మహిళా సాధికారిత తెలుగుదేశం పార్టీలోనే సాధ్యపడిందని మహిళల పక్షపాతి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని తిరుపతి పార్లమెంటు తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి పేర్కొన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు.మహిళల పక్షపాతి తెలుగుదేశం పార్టీ అని తెలుగుదేశం పార్టీని ఆదరించాలని ఆమె కోరారు గూడూరు నియోజకవర్గం,పట్టణ రూరల్ మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపినారు.భారతీయ సంస్కృతిలో మహిళలకు ఎంతో గొప్ప స్థానం ఉందన్నారు. ఒక తల్లిగా, ఒక సోదరిగా, ఒక భార్యగా, ఒక స్నేహితురాలిగా మహిళలు పురుషుల జీవితంలో ఎంతో గొప్ప పాత్రను పోషిస్తున్నారన్నారు. వారి జీవితాన్ని తమ కుటుంబం కోసం, సమాజం కోసం అంకితం ఇస్తున్నారన్నారు. అలాంటి స్త్రీమూర్తులందరికీ గౌరవించేలా మహిళా దినోత్సవం రోజును జరుపుకోవాలన్నారు. మహిళా దినోత్సవం స్ఫూర్తిని ప్రతీరోజు కొనసాగించాలని తెలిపారు. మహిళలు ఆర్థికంగా,సామాజికంగా అభివృద్ధి చెందాలంటే రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ గెలిపించాలని అదే విధంగా ,గూడూరు ఎమ్మెల్యేగా సునీల్ కుమార్ ను, ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడును గెలిపించుకోవాలన్నారు.

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి
అక్రమ నిర్మాణాల కూల్చివేతలు

- సీఎం రేవంత్ సలహాదారుతో మల్లారెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి భేటీ
- కబ్జాలను కాపాడాలంటూ ముఖ్యమంత్రికి విన్నపాలా.?

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) దుండిగల్ చెరువును ఆక్రమించి నిర్మించిన మర్రి రాజశేఖర్ రెడ్డికి చెందిన భవనాలను గురువారం ఉదయం కూల్చివేశారు. ఈ సందర్భంగా మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డితో సమావేశం అయ్యారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అక్రమ కూల్చివేతలని అంటున్నారు. వారం రోజుల కిందటే నోటీసులు ఇచ్చారని కనీసం తమకు సమాధానం చెప్పే అవకాశం కూడా ఇవ్వలేదని అంటున్నారు. ఈ క్రమంలో వారు సీఎం సలహాదారుతో సమావేశం కావడం రాజకీయవర్గాల్లో ఆసక్తికరంగా మారింది. మాజీ మంత్రి మల్లారెడ్డి అల్లుడు, మల్కాజిగిరి బీఆర్ఎస్ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి కాలేజీకి చెందిన భవనాలను అధికారులు కూల్చివేశారు. దుండిగల్‌లోని చిన్న దామరచెరువు ఎఫ్‌టీఎల్ బఫర్ జోన్‌లో మర్రి రాజశేఖర్‌రెడ్డికి సంబంధించిన ఐఏఆర్ఈ, ఎంఎల్ఆర్ఐటీఎం కళాశాలలకు చెందిన రెండు శాశ్వత భవనాలు, 6 తాత్కాలిక షెడ్లు కూల్చివేశారు. మొత్తం 8.24 ఎకరాల చెరువు (ఎఫ్‌టీఎల్ బఫర్ జోన్) పూర్తిగా ఆక్రమించి పార్కింగ్ కోసం రోడ్లు, భవనాలు నిర్మించినట్లు నీటిపారుదల శాఖ, రెవెన్యూ అధికారులు గతంలో గుర్తించారు. అయితే బీఆర్ఎస్ ప్రభుత్వంలో అప్పటి మంత్రులు ఎమ్మెల్యేలు చేసిన భారీ అవినీతి అక్రమాలను అప్పటి కెసిఆర్ ప్రభుత్వం పూర్తిగా వెనుకేసుకొచ్చింది ప్రభుత్వ స్థలాలు ఎక్కడ కనిపిస్తే అక్కడ కబ్జా చేశారు. చివరికి చెరువులు, నాలాలను, పార్కులను కూడా కబ్జా చేశారు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు రాజకీయ నేతలు. ఈ మేరకు వారం రోజుల క్రితం యాజమాన్యానికి నోటీసులిచ్చారు. తాజాగా మేడ్చల్ కలెక్టర్ ఆదేశాల మేరకు ఇరిగేషన్, రెవెన్యూ, పోలీసుల ఆధ్వర్యంలో కూల్చివేతలు చేపట్టారు. మల్లారెడ్డికి ఇటీవలే అధికారులు షాక్ ఇచ్చారు. గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీలో హెచ్ఎండీఏ లే అవుట్ లో ఆయనకు సంబంధించిన కాలేజీ రోడ్డును అధికారులు తొలగించారు. ఇక్కడ 2,500 గజాల భూమిని ఆయన ఆక్రమించి రోడ్డు నిర్మించారని ఆరోపణలున్నాయి. దీనిపై గతంలో మేడ్చల్ మల్కాజిగిరి ఎంపీగా ఉన్న ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి అప్పట్లో అధికారులకు ఫిర్యాదు చేశారు. తన కాలేజీ కోసమే అప్పట్లో మల్లారెడ్డి రోడ్డు వేసుకున్నారని ఆరోపించారు. కాగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ భూమి అంశం మరోసారి తెరపైకి వచ్చింది. ఈ మేరకు హెచ్ఎండీఏ స్థలం ఆక్రమణలపై కలెక్టర్ దృష్టి సారించారు. అక్రమంగా వేసిన రోడ్డును తొలగించాలని అధికారులను ఆదేశించగా ఆ రోడ్డును అధికారులు తొలగించారు. అధికారులు తన కాలేజీ రోడ్డును తొలగించడంపై మాజీ మంత్రి మల్లారెడ్డి స్పందించారు. తనను కావాలనే కొంత మంది టార్గెట్ చేశారని అన్నారు. ప్రభుత్వం తనపై రాజకీయ కక్ష సాధింపు చర్యలు చేపడుతోందని మండిపడ్డారు. హెచ్ఎండీఏ అధికారుల అనుమతి తీసుకునే అప్పట్లో కాలేజీకి రోడ్డు వేశామని స్పష్టం చేశారు. 2,500 గజాల స్థలానికి ప్రత్యామ్నాయంగా స్థలాన్ని మున్సిపాలిటీకి ఇచ్చామని చెప్పారు. మరో వైపు మర్రి రాజశేఖర్ రెడ్డిపై పోలీసులు కేసులు పెట్టారు. ఉచిత ఎల్ఆర్ఎస్‌ను అమలు చేయాలంటూ బీఆర్ఎస్ శ్రేణులు అల్వాల్ సర్కిల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అక్కడ పోలీసు అధికారితో వాగ్వాదానికి దిగడంతో ప్రభుత్వ ఉద్యోగి విధులకు ఆటంకం కలిగించారంటూ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిపై కేసు నమోదు చేశారు. అల్వాల్ సర్కిల్ కార్యాలయానికి ఉదయాన్నే వెళ్లిన డీసీ శ్రీనివాస్ రెడ్డిని ధర్నా చేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి విధులకు ఆటకం కలుగజేయడంతో పాటు పౌరుష పదజాలాలతో మాట్లాడటంతో పాటు దూషించారని డీసీ ఫిర్యాదు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ రాహుల్ దేవ్ తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు. అయితే కబ్జా చేసిన స్థలాలు కనుమరుగవుతున్నాయని బాధతో మామ అల్లుడు ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆగహం వ్యక్తం చేస్తున్నారు.

గూడూరు నియోజకవర్గంలో ప్రజలకు అండగా ఉంటా

- మున్సిపాలిటి ప్రజలకు రెండు పూటలా నీరివ్వడం ప్రధమ ప్రాధాన్యత
- విందూరు నుంచి టిడ్కో గృహాలకు నీరు ఇచ్చేందుకు శాశ్వత ప్రణాళిక
- పథకాల అమలు చూసి ముస్లిం మైనారిటీ ఓట్లు వైఎస్ఆర్ సీపీకి
- గత ప్రభుత్వ పథకాలతో పోల్చి నిర్ణయం తీసుకున్నారు
- బిజెపితో కలిసి పోటీ నాడు చారిత్రాత్మక తప్పిదమన్నారు
- నేడు జగన్ ను ఎదుర్కోలేక మళ్ళీ అదే పాట పాడుతున్నారు
- గూడూరులో జరిగిన ముస్లిం మైనారిటీ సమావేశంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మేరిగ

గూడూరు (ప్రశ్న న్యూస్) వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ముస్లిం మైనార్టీలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని స్థానిక సంస్థల ఎమ్మెల్సీ, శాసనమండలి విప్, గూడూరు నియోజకవర్గ సమన్వయకర్త మేరిగ మురళీధర్ స్పష్టం చేశారు. ఈ క్రమంలో వైఎస్సార్సీపీని ఆదరించేందుకు ఇప్పటికే ముస్లిం, మైనార్టీలు ఓ నిర్ణయానికి వచ్చారని చెప్పారు. తెలుగుదేశం ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో బెరీజు వేసుకొని వైకాపా కు మద్దతిస్తున్నట్లు చెప్పారు. ఈ క్రమంలో గూడూరు నియోజకవర్గ అభివృద్ధికి సాయశక్తుల కృషి చేస్తానని. ప్రజలు ఆదరించాలని ఆయన పిలుపునిచ్చారు. గూడూరు సనత్ నగర్ లో ఉన్న తన నివాసంలో ముస్లిం మైనార్టీల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ముస్లిం మైనారిటీలు వైకాపాను ఆదరించాలని పిలుపునిచ్చారు. గూడూరు ప్రజలకు రెండు పూటలా నీరు అందించేందుకు మొదటి ప్రాధాన్యతగా ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. విందూరు నుంచి టిడ్కో గృహాలకు నీరు ఇచ్చేందుకు శాశ్వత ప్రణాళిక సిద్ధం చేస్తామని చెప్పారు. నాడు బిజెపితో కలిసి ఎన్నికలకు వెళ్లడం చారిత్రాత్మక తప్పిదం అన్న చంద్రబాబు ఈసారి వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఎదుర్కోలేక మళ్ళీ అదే పాట పాడుతున్నట్లు ఎద్దేవా చేశారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ, ఆ పార్టీ కేంద్ర పాలక మండలి సభ్యుడు ఎల్లసిరి గోపాల్ రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు బొమ్మిడి శ్రీనివాసులు, రూరల్ మండల పార్టీ అధ్యక్షుడు మల్లు విజయ్ కుమార్ రెడ్డి, నాయకులు చేవురు విజయ మోహన్ రెడ్డి, నాశిన నాగులు, బత్తిన విజయ్ కుమార్, మొబిన్ భాష, చోళవరం గిరిబాబు, ముస్లిం మైనార్టీస్ టౌన్ ప్రెసిడెంట్ జహీర్, మగ్ధుమ్ మొహిద్దీన్, అల్తాఫ్, జలీల్, బాబు, మహిళ నాయకురాలు జీనత్ తదితరులు పాల్గొన్నారు.

మైనారిటీల పక్షపాతి సీఎం జగన్

- ప్రతిపక్షాల కల్లబొల్లి మాటలు నమ్మి మోసపోవద్దు
- మేరిగ మురళీని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుందాం
- మైనారిటీలపై చంద్రబాబు వివక్ష
- వైసీపీ నాయకుల వెల్లడి
- బుడ్డ బెదిరింపులకు భయపడను
- దిగజారుడు రాజకీయాలు మానుకో
- వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్

గూడూరు (ప్రశ్న న్యూస్) ముస్లిం మైనారిటీల పక్షపాతి ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డి అని వైసీపీ మైనారిటీ నాయకులు అన్నారు. గురువారం సాయంత్రం గూడూరు సనత్ నగర్లో వైసీపీ మైనారిటీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి మగ్ధూమ్ మొహిద్దీన్ అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి మైనారిటీల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ మాట్లాడుతూ ఎన్ని అడంకులు ఎదురైనా మేనిఫెస్టోను భగవద్గీత, ఖురాన్, బైబిల్ గా భావించి అన్ని వాగ్దానాలను అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఆదరించిన పార్టీని, ఆత్మీయులను మోసం చేసే నైజం నాది కాదన్నారు. టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సునీల్ కుమార్ దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేనెలాంటి వాడినో, నా వ్యక్తిత్వం ఏంటో ప్రతిపక్ష నాయకులను అడిగినా చెబుతారన్నారు. వైసీపీ నాయకులు, కార్యకర్తల జోలికి వస్తే వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. జగన్మోహన్ రెడ్డి సీఎం అయితేనే రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలవుతాయన్నారు. స్వచ్ఛాంధ్ర ఛైర్ పర్సన్ పొణకా దేవసేనమ్మ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ సంతోషంగా జీవించాలన్నదే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్యమన్నారు. అందుకోసమే వాలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసి గడపగడపకూ సంక్షేమ పథకాలు అందిస్తున్నారని తెలిపారు. మైనారిటీలకు సీఎం జగన్ పెద్ద పీట వేశారన్నారు. ఉప ముఖ్యమంత్రితో పాటు, కార్పొరేషన్లు, నామినేటెడ్ పోస్టులు కేటాయించారని గుర్తుచేశారు. వైసీపీ సీఈసీ నాయకులు ఎల్లసిరి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ మైనారిటీలు అధిక శాతం దర్జీలు, మెకానిక్ లు, పెయింటర్లు, బేల్దార్లు, కూలీలు అధిక శాతం ముస్లిం లేనన్నారు. దీనిని గుర్తించిన వైఎస్ఆర్ మైనారిటీలకు నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించారన్నారు. దానిని జగన్మోహన్ రెడ్డి కొనసాగిస్తూ ముస్లింల పక్షపాతిగా నిలిచారన్నారు. జగన్ ను మళ్లీ సీఎంగా మురళీధర్ ను ఎమ్మెల్యేగా చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. వైసీపీ సీనియర్ నాయకులు చేవూరు విజయ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వాలకు వైసీపీ ప్రభుత్వానికి తేడాను మైనారిటీలు గుర్తించాలన్నారు. అందుకనుగుణంగా ముందుకు సాగాలన్నారు. లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ సంక్షేమ ఫలాలు అందించిన జగన్ లాంటి సీఎం దేశంలోనే లేరన్నారు. దేశంలోనే రాష్ట్రంలోని అన్ని కుటుంబాలు లబ్ది పొందిన ఏకైన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అన్నారు. కోట ఎంపీటీసీ, వైసీపీ జిల్లా మైనారిటీ సెల్ సెక్రటరీ మొబీన్ బాష మాట్లాడుతూ మైనారిటీలకు చంద్రబాబు ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో 2,500 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే జగన్న ఐదేళ్ల కాలంలో మైనారిటీలకు 25000 కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లు సభికుల కరతాళ ధ్వనుల నడుమ ప్రకటించారు. బీసీ నాయకులు నాసిన నాగులు మాట్లాడుతూ మేరిగ మురళిను 50వేల ఓట్ల మెజారిటీతో గెలిపించుకునేందుకు మైనారిటీ నాయకులు కృషి చేయాలని కోరారు. వైసీపీ పట్టణాధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో సంక్షేమం ఎన్టీఆర్, వైఎస్ఆర్ తర్వాత అంతకంటే భారీ స్థాయిలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావించి అన్ని వర్గాలకు న్యాయం చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి అన్నారు. వైసీపీ పట్టణ మైనారిటీ సెల్ అధ్యక్షుడు జహీర్, మైనారిటీల పక్షపాతి జగనన్న తొలి జాబితాలోనే ఏడుగురు మైనారిటీలకు అవకాశం కల్పించిన ఘనత సీఎం జగన్ కే దక్కుతుందన్నారు.అనంతరం సుమారు వంద మంది మైనారిటీలు వైసీపీలో చేరారు.

మేరిగ మురళీధర్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు నాసిన నాగులు, మగ్ధూమ్, తిరుపతి జిల్లా మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి పీ. అజీజ్ ఖాన్, జీ. జలీల్, షేక్ బాబు, హాషిం, అర్షద్, నారాయణ రెడ్డి, పూర్ణ 300 మంది మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

అనకాపల్లిలో చేయూత కార్యక్రమం

అనకాపల్లి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో భాగమైన చేయూత లబ్దిదారులకు నాలుగో విడత లబ్ధిని అందించే కార్య క్రమాన్ని అనకాపల్లి జిల్లాలో వైసీపీ శ్రేణులు ఘనంగా నిర్వ హిస్తున్నాయి.

ఎన్నికలకు ముందు జరుగుతున్న ఈ సభ ఎన్నికల శంఖా రావానికి నాంది పలుకుతుందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమ ర్నాథ్ ఇప్పటికే ప్రకటించారు. దీంతో వైసీపీ శ్రేణులు రెట్టించిన ఉత్సాహంతో ఈ సభను విజయవంతం చేయడానికి సిద్ధమవు తున్నారు. ఈ సభలో జగన్మో హన్ రెడ్డి కీలక ప్రసంగం చేయనున్నా రని పార్టీ నాయకులు విశ్లేషిస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ మా ట్లాడుతూ వైయస్సార్ చేయూత నాలు గో విడత కార్యక్రమంలో భాగంగా పిసినికాడలో ఏర్పాటు చేసిన సభ నుంచి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి 25 లక్షల మందికి చేయూత లబ్ధిని అందించనున్నారని చెప్పారు. ఎస్సీ ఎస్టీ బీసీ మహిళలకు ఐదు సంవత్సరాలలో సుమారు 70 వేల రూపాయల లబ్ధిని అందజేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కు తుందని అన్నారు.

శ్రీకాళహస్తి క్షేత్రంలో బ్రహ్మోత్సవం
నాలుగో రోజు గంధర్వరాత్రి ఉత్సవం.

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాలుగో రోజు వేడుకలు శ్రీకాళహస్తి క్షేత్రంలో గంధర్వరాత్రి ఉత్సవం వైభవంగా నిర్వహించారు. ఆలయ అలంకార మండపంలో అర్చక, వేద పండితులు.. జ్ఞానప్రసూనాంబ సమేత వాయులింగేశ్వరుని ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా పూలతో సర్వాంగ సుందరంగా అలంకరించి.. శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. అనంతరం మంగళ వాయిద్యాల నడుమ మహామంగళహారతి ఇచ్చి స్వామి, అమ్మ వార్లను చతుర్ముఖ మాడవీధుల్లో రావణ, మయూర , వాహనాల సేవ నిర్వహించారు. భక్తాగ్రేసరుడైన రావణ వాహనంపై, శ్రీకాళహస్తీశ్వర స్వామి, మయూర వాహనంపై జ్ఞానప్రసూనాంబ పుర విహారం చేశారు. విద్యుత్ దీపాల కాంతిలో జరిగిన ఊరేగింపులో భక్తులు విశేషంగా పాల్గొని స్వామి అమ్మవార్ల దివ్య మంగళ రూపాన్ని దర్శించకున్నారు.

జగన్ మోహన్ రెడ్డి తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

- సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య చేతుల మీదుగా 8 కోట్ల 38 లక్షల రూపాయలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

ఓజిలి (ప్రశ్న న్యూస్) జగన్మోహన్‌రెడ్డితోనే అభివృద్ధి సాధ్యమని సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు.సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య చేతుల మీదగా 8 కోట్ల 38 లక్షల రూపాయలు రోడ్ల నిర్మాణ పనులకు గురువారం ఓజిలి మండలంలోని చిలమాను చేను హరిజన కాలనీలో ఆయన చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు.ఓజిలి మండలంలోని కర్రబల్లోలు ఆర్%ఉ% బి రోడ్డు నుండి బట్లకనుపూరు , భువనగిరి పాలెం మీదుగా అయ్యవారిపాలెం రోడ్డు వరకు బీటి రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చిలమాను చేను, కర్ర బల్లవోలు, బట్ల కనుపూరు, భువనగిరి పాలెం ప్రజలు రోడ్లు లేక అవస్థలు పడుతున్నట్లు నాయకులు తమ దృష్టికి తీసుకురావడంతో రోడ్లు నిర్మించడానికి కృషి చేస్తున్నట్లు ప్రజల కష్టాలు తీర్చేందుకు శంకుస్థాపన చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు .రోడ్డు పనులను నాణ్యతతో నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులు కాంట్రాక్టర్లు ఆదేశించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు సంవత్సరాలుగా రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిందన్నారు.సంక్షేమం అభివృద్ధిని సమపాళ్లలో పరుగులు తీయిస్తున్న జగనన్నకు మళ్లీ సీఎంగా అవకాశం కల్పించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు.సామాజిక న్యాయం సీఎం వైఎస్ జగన్‌కు మాత్రమే సాధ్యమని ఎమ్మెల్యే సంజీవయ్య స్పష్టం చేశారు. అన్ని వర్గాల వారికి రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ప్రాధాన్యత ఇచ్చారని వివరించారు. జగనన్న పాలన మళ్లీ వస్తేనే ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందుతాయని చెప్పారు. వలంటీర్, సచివాలయాల వ్యవస్థలు కొనసాగాలన్నా వైఎస్సార్‌సీపీని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. గత ప్రభుత్వాలకు కనువిప్పు కలిగించేలా, నేడుదేశానికి దిక్సూచిగా బాలల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన ఘనత జగనన్నకే దక్కిందన్నారు. ప్రజలకు మెరుగైన వైద్యం కోసం ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.25 లక్షల వరకు పెంచారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని ఎమ్మెల్యేకిలివేటి సంజీవయ్య ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లు గడ్డం అరుణారెడ్డి , నాయుడుపేట ఎంపీపీ కె. ధనలక్ష్మి , ఆర్డబ్ల్యుఎస్ ఏఈ.సుమన్ ,రెడ్డి,మండల అధ్యక్షుడు పాదర్తి. హరినాథ్ రెడ్డి, ఎంపీటీసీలు గుంటమదుగు రఘురామరాజు,సర్పంచులు సాయిరాం చల్లా హంస వేణి, యనమల ఉమామహేశ్వరి, కో ఆప్షన్ సభ్యులు షేక్ ఖాదర్బాషా ,నాయకులు గుడ్ల వెంకటరెడ్డి, దేశి రెడ్డి మధుసూదన్ రెడ్డి, ఉచ్చురు హరినాథ్ రెడ్డి, దామోదర్ రాజు, ముమ్మడి సుబ్బారావు యాదవ్, యనమల గురవయ్య, శంకు మహేంద్ర, వేణు రెడ్డి, రామ్మూర్తి రాజు, మురుగేష్, శ్రీనివాసులు, సురేష్ రెడ్డి,నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ ఉద్యోగులకు జగన్ సర్కార్ గుడ్‌న్యూస్

- రెగ్యులరైజ్ చేస్తూ ఉత్తర్వులు

అమరావతి (ప్రశ్న న్యూస్) సీఎం జగన్ కాంట్రాక్ట్ ఉద్యోగులకు శుభవార్త చెప్పారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తనిచ్చిన మాట ప్రకారం వైద్య ఆరోగ్య శాఖలో అర్హులైన కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ ఇచ్చింది. క్రమబద్ధీకరణ కోసం గైడ్ లైన్స్ కూడా విడుదల చేశారు. దీని ప్రకారం వైద్య ఆరోగ్య శాఖలో 2014 ఏప్రిల్ ఒకటి నాటికి కాంట్రాక్ట్ ఉద్యోగులగా పనిచేస్తున్నవారు క్రమబద్ధీకరణకు అర్హత పొందుతారు. ఇలా అర్హులైన 2146 మందిని క్రమబద్ధీకరిస్తూ వైద్య శాఖ స్పెషల్ సీఎస్ కృష్ణబాబు ఉత్తర్వులు జారీ చేశారు. క్రమబద్ధీకరించిన వారిలో పబ్లిక్ హెల్త్, ఫ్యామిలీ వెల్ ఫేర్ విభాగంలో 2025 మంది వైద్య సిబ్బంది, డిఎంఈ పరిధిలో 62, కుంటుంబ సంక్షేమ శాఖలో 55 మంది, ఆయుష్, యునానీ విభాగాలలో నలుగురు ఉద్యోగులు ఉన్నారు. సీఎం జగన్ పాదయాత్ర సందర్భంగా క్రాంటాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు.సీఎం జగన్ ఉమెన్స్ డేకు ముందు రోజు మహిళలకు ఆర్థిక సాయం చేశారు. 58 నెలల పరిపాలనలో అక్క చెల్లెమ్మల అభివృద్ధే లక్ష్యంగా పని చేసినట్లు చెప్పారు. వైఎస్సార్ చేయూత కార్యక్రమంతో ప్రతీ మహిళకు ఆర్థిక స్వావలంబన చేకూరిందన్నారు. చేయూత నిధుల పంపిణీ 14 రోజుల పాటు కొనసాగుతుందని చెప్పారు. చేయూత ద్వారా అక్కచెల్లెమ్మలకు రూ.75వేలు ఇస్తున్నట్లు ప్రకటించారు. అమ్మఒడి పథకం ద్వారా 53లక్షల మంది తల్లులకు తమ ప్రభుత్వంగా బాసటగా నిలిచిందని జగన్ అన్నారు. పిల్లల చదువుల కోసం వైసీపీ ప్రభుత్వం భారీగా ఖర్చు పెడుతుందన్నారు. గత ప్రభుత్వం ఇలాంటి పథకాలు ఉన్నాయా అని ప్రశ్నించారు. మహిళల రక్షణ కోసం దిశా యాప్, దిశా పోలీసు స్టేషన్లను ఏర్పాటు చేసినట్లు సీఎం గుర్తు చేశారు.

అన్ని పార్టీల ప్రతినిధులతో ఏపీ సీఈవో మీనా సమావేశం

- కీలక సూచనలు

అమరావతి (ప్రశ్న న్యూస్) ఏపీలో అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల విడుదలకు ఈసీ సన్నాహాలు చేస్తోంది. వచ్చే వారం కచ్చితంగా సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ విడుదలవుతుందని రాష్ట్రంలో రాజకీయ పార్టీలు అంచనా వేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో గురువారం రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ముకేష్ కుమార్ మీనా భేటీ అయ్యారు. సచివాలయంలో రాజకీయ పార్టీలతో ఎన్నికల నిర్వహణపై చర్చించిన సీఈవో వారికి పలు కీలక సూచనలు చేశారు. ముఖ్యంగా రాష్ట్రంలో ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తర్వాత చేయాల్సిన పనులపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు సీఈవో పలు సూచనలు చేశారు. ఇందులో ఎన్నికల ప్రచారం, బహిరంగసభల నిర్వహణ, హెలికాప్టర్ల వాడకం, ఎన్నికల వ్యయం వంటి అంశాలపై సీఈవో కీలక సూచనలు చేశారు. వీటిని తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుందని వారికి తేల్చిచెప్పారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల కాగానే కోడ్ అమల్లోకి వస్తుందని, అప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపైనా హెచ్చరికలు చేశారు. రాజకీయ పార్టీలు, వారి ప్రతినిధులు ఎన్నికల ప్రక్రియపై సమగ్ర అవగాహన ఏర్పర్చుకుని రాష్ట్రంలో జరిగే ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో ఎంతో పారదర్శకంగా నిర్వహించేందుకు సహకరించాలని మీనా కోరారు. ఈసీ ఎన్నికల షెడ్యూలును ప్రకటించిన వెంటనే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వస్తుందని, నోటిఫికేషన్ మాత్రం ఐదారు రోజుల తర్వాత వస్తుందనే విషయాన్ని అన్ని రాజకీయ పార్టీలు గుర్తించాలన్నారు. ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకూ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉంటుందన్నారు. ఈ సమయంలో రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల నియమావళికి లోబడి ప్రవర్తించాల్సి ఉంటుందన్నారు. ఎటు వంటి బహిరంగ కార్యక్రమాలను నిర్వహించాలన్నా ముందుగా అనుమతి పొందాల్సి ఉంటుదన్నారు. రాజకీయ పార్టీలు, ప్రతినిధులు నిర్వహించే ఎటు వంటి కార్యక్రమాలను అయినా పూర్తి స్థాయిలో వీడియోగ్రఫీ ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. కుల, మత, భాష ప్రాతిపదిక ఓటర్లను ప్రేరేపించడం, ఓట్లు వేయమని అడగడం పూర్తిగా నిషిద్ధమన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోనున్న సమయంలో అభ్యర్థులు, ఏజంట్లు, కార్యకర్తలు రూ.50 వేలకు మించి నగదు, రూ.10 వేలకు మించి విలువైన వస్తులు వాహనాల్లో రవాణా చేయడం నిషిద్ధమన్నారు. స్టార్ క్యాంపైనర్లు రూ.1.00 లక్షకు మించి నగదు కలిగి ఉండ కూడదన్నారు. పరిమితికి మించి నగదు ఉన్న వాహనాలను, నగదును సీజ్ చేస్తామన్నారు.ఎన్నికల షెడ్యూలు ప్రకటించిన వెంటనే నామినేషన్ల ప్రక్రియ కూడా ప్రారంభం అవుతుందన్నారు. ఎన్నికల్లో పోటీచేసే లోక్ సభ అభ్యర్థులు రూ.25 వేలు, శాసనసభ అభ్యర్థులు రూ.10 వేలు నగదు రూపేణాగాని లేదా ఆర్.బి.ఐ./ట్రెజరీ ద్వారా సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుదన్నారు. చెక్కులు, బ్యాంకు డ్రాఫ్టులను అనుమతించడం లేదన్నారు. ప్రభుత్వ పనిదినాల్లో ఉదయం 11 గంటల నుండి మద్యాహ్నం 3 గంటల వరకు మాత్రమే సంబంధిత ఆర్.ఓ.లు, ఏఆర్ఓలు నామినేషన్లను స్వీకరిస్తారన్నారు. నామినేషన్లు వేసేందుకు వచ్చే అభ్యర్థులు 100 మీటర్ల దూరంలో వారి వాహనాలను నిలపాలన్నారు. అభ్యర్థితో కలుపుకుని మొత్తం ఐదుగురిని లోపలకు అనుమతిస్తామన్నారు. ఎన్నికల్లో రాజకీయ పార్టీలు, అభ్యర్థులు చేసే ఎన్నికల వ్యయంపై పూర్తి స్థాయిలో నిఘా ఉంటుందన్నారు. ప్రతి లోక్ సభ అభ్యర్థికి రూ.95 లక్షలు, శాసన సభ అభ్యర్థికి రూ.40 లక్షల మేర వ్యయం చేసేందుకు అనుమతి ఉందన్నారు. ఈ వ్యయాన్ని బహిరంగ సభల నిర్వహణకు, పోస్టర్లు, బ్యానర్లు, వాహనాల వినియోగానికి మాత్రమే ఖర్చు చేయాల్సి ఉంటుందన్నారు. ఓటర్లను ప్రభావితం చేసే విధంగా నగదు, బహుమతులు, మద్యం, ఇతర వస్తులు పంపిణీ చేయడం చట్ట విరుద్ధమన్నారు.

మంథనిలో శివరాత్రికి ముస్తాబైన శివాలయాలు

మంథని(ప్రశ్న న్యూస్) మంత్రపురిగా, వేద గడ్డగా ప్రసిద్ధిగాంచిన మంథనిపట్టణంలో ఎంతో విశిష్టత కలిగిన శివాలయాలు ఉండడం విశేషం. గోదావరి నది తీరంలో గల శ్రీ గౌతమేశ్వరాలయం, తమ్మి చెరువు కట్ట వీధిలో గల శ్రీ ఓంకారేశ్వర, శ్రీ బిక్షేశ్వర ఆలయాలు, రావుల చెరువు కట్ట వీధిలో గల శ్రీ శిలేశ్వర సిద్దేశ్వర ఆలయాలు ఎంతో ప్రసిద్ధిగాంచాయి. ఈ ఆలయాల్లో ప్రతినిత్యం నిత్యాభిషేకాలు జరుగుతుంటాయి. శివరాత్రి రోజున ఈ ఆలయాల్లో శివపార్వతుల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. భక్తులు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమాల్లో పాల్గొని శివనామస్మరణతో శివరాత్రి రోజున తన్మయు లవుతారు. అలాగే శ్రీ సురాబాండేశ్వరాలయం, శ్రీ రామలింగేశ్వర ఆలయం మంథనిలో ఎంతో ప్రాముఖ్యత సంచరించుకున్నాయి. అర్ధరాత్రి 12 గంటలకు ఈ ఆలయాల్లో శివలింగంపై "నిశీధళము" సమర్పించడానికి భక్తులు ఎంతో ఆరాటపడుతుంటారు. దక్షిణ భారతదేశంలో పశ్చిమ ముఖంగా స్వయంభుగా వెలసిన ఏకైక దేవాలయంగా శ్రీ బిగ్వీశ్వర స్వామి దేవాలయం ఎంతో ప్రసిద్ధిగాంచింది. బోడగుడిగా పిలవబడే ఈ యొక్క ఆలయం యొక్క శిఖరాన్ని కీర్తిశేషులు మహావాది విస్సన్న కట్టించారు. అలాగే శ్రీ శైలేశ్వర సిద్దేశ్వర ఆలయాన్ని లోకే పెద్ద రామన్న మనుమలు లోకి మనోహర్, లోకి శరత్ వారి కుటుంబ సభ్యులు ఎంతో ముస్తాబు చేశారు.

శివరాత్రి యొక్క విశిష్టత

శివరాత్రి పర్వదినం భక్తులకు ఎంతో ప్రాముఖ్యమైనది. మానవులకే కాకుండా దేవతల కూడా ఎంతో ప్రీతిపాత్రమైన పండుగ శివరాత్రి. ఎందువల్లనంటే అమృతం కోసం దేవదానవులు క్షీరసాగర మధనం చేస్తున్న సమయంలో అమృతం కంటే ముందు హాలాహలం పుట్టింది. హలో హలో అని అలాగే విడిచిపెడితే అది మురిలోకాలను దహించి వేసే ప్రమాదం ఉండడంతో దేవదానవులందరూ భయాందోళనకు గురవుతారు. హలో హలో నుండి లోకాలను రక్షించాలంటూ మహాదేవుడైన శంకరుడిని శరణు వేడుతారు. లోక కళ్యాణార్థం లోక రక్షణ కోసం ఆ గరళాన్ని శివుడు తానే మింగి గొంతులో బంధించి హలో హలో నుండి ముల్లోకలను రక్షిస్తాడు. అందుకే ఆయన గరల కంఠుడయ్యాడు. అలాగే హాలాహల ప్రభావానికి శివుని కంఠం కామెడీ పోయి నీలముగా మారడంతో నీలకంఠుడయ్యాడు. హలో హలో అని గొంతులో బంధించడం మూలంగా శివునికి ఎంతో తాపం కలిగిస్తుంది. ఆ తాపాన్ని తగ్గించుకోవడం కోసం క్షీరసాగర మదనంలో పుట్టిన చంద్రుని తలపై ఉంచుకుంటాడు. అలాగే నిరంతరం తాపోపశమ ణం కోసం గంగను నెత్తిన పెట్టుకుంటాడు. అందుకొరకే శివునికి నిత్యాభిషేకం జరుగుతుంది. హలో హలో మింగిన శివుడు మూర్చి ల్లుతాడు. ఆందోళన చెందిన దేవతలు శివునికి మెలుకువ వచ్చేంతవరకు తెల్లవారుళ్ళు ఉపవాస దీక్ష చేపట్టి జాగరణం చేస్తారు. ఇదంతా కూడా బాగా బహుళ చతుర్దేసినాడు అంటే శివరాత్రి రోజు జరిగినది. అందుకే భక్తులందరూ శివరాత్రి రోజున ఉపవాసంతో పాటు జాగరణ చేస్తే శివుని కృపకు పాత్రులు అవుతారు.

శివాలయంలో పాటించవలసిన నియమం

శివాలయములో ప్రవేశించిన తర్వాత నందికి ఏ ప్రక్కనుంచి లోపలకు వెళ్తారో ఆ ప్రక్కనుంచి మాత్రమే వెనక్కి రావాలి. శివలింగం, నందీశ్వ రుల మధ్య నుంచి రాకూడదు. ఇలావచ్చినా పుణ్యం రాదు సరి కదా పూర్వ జన్మలోని పుణ్యం కూడా పోతుంది.

బిల్వ దళం ప్రాముఖ్యత

బిల్వం లేదా మారేడు దళం అంటే శివుడికి మహా ఇష్టం. బిల్వ దళం మూడు అకుల్ని కలిగి ఉంటుంది. ఇందులో కుడి ఎడమలు విష్ణు, బ్రహ్మలైతే మధ్యలో ఉండేది శివుడు. మారేడుకు "శివప్రియ" అని మరోపేరు ఉంది. బిల్వదళం పొరబాటున కాలికి తగిలితే ఆయష్షు క్షీణిస్తుందంటారు. ఇది శివుడి అజ్ఞగా చెప్పబడింది. బిల్వం ఇంటి ఆవరణంలోని ఈశాన్యంలో ఉంటే ఐశ్వర్యం సిద్ధిస్తుంది . తూర్పున ఉంటే సౌఖ్యం కలుగుతుంది. పశ్చిమాన ఉంటే సంతానాభివృద్ధి. దక్షిణాన ఆపదల నివారణగా తెలుపబడింది . వసంతం, గ్రీష్మంలో బిల్వంతో శివున్ని పూజిస్తే అనంతకోటి గోదాన ఫలితం కలుగుతుంది.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని సహజను సన్మానించిన డీఈఓ

మంథని(ప్రశ్న న్యూస్) రామగిరి మండలం రత్నాపూర్ ప్రభుత్వ పాఠశాలలో ట్రిపుల్ ఐటీ విద్యార్థిని నగునూరి సహజ ను గురువారం పెద్దపల్లి డీఈవో డి.మాధవి సన్మానించారు. బేగంపేటకు చెందిన నగునూరి సతీష్-శైలజల కూతురు సహజ రత్నాపూర్ ప్రభుత్వ పాఠశాలలో 8 వ తరగతి వరకు, బేగంపేట ప్రభుత్వ పాఠశాలలో 9,10 వ తరగతి పూర్తి చేసింది. బాసర ట్రిపుల్ ఐటీ లో 6 సంవత్సరల కోర్సులో చేరింది.రెండు సంవత్సరాలు పూర్తి చేసుకొని, ప్రస్తుతం బీ.టెక్ (ఈ.సి.ఈ) ఫస్ట్ ఇయర్ విద్య ను అభ్యసిస్తుంది. ముంబై కి చెందిన సిమెన్స్ కంపెనీ స్కాలర్ షిప్ కి ఎంపిక అయ్యింది. ప్రభుత్వ పాఠశాలలో చదివి , ఉన్నత విద్యా కూడా ప్రభుత్వ కళశాల లో చదవడం పై డీఈవో మాధవి ఈ విద్యార్థినిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎం.ఈ.వో పల్లేపాటి సంపత్ రావు, హెచ్.ఎం వేగోలపు సదానందం, తాజా మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు, ఎంపిటిసి దర్మల రాజ సంపత్, మాజీ విద్య కమిటీ ఛైర్మెన్ నగునూరి శ్రీనివాస్, మాజీ హెచ్.ఎం కొప్పుల శ్రీపాద రావు, కాంప్లెక్స్ హెచ్.ఎం తోము శోభన్ రావు, మండల నోడల్ అధికారి కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉపవాసం జాగారణతో శివుని కటాక్షం లభిస్తుంది

కోయిలకొండ (ప్రశ్న న్యూస్) మహాశివరాత్రి హిందువులు ఆచరించే ఒక ముఖ్యమైన పండగ అని కోయిలకొండ మండల పరిధిలోని సూరారం గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు బి.రాంమోహన్ అన్నారు. ఆధ్యాత్మిక ప్రభోధానుసారం మనిషిని దైవానికి దగ్గర చేసే సాధనే శివరాత్రి పరమార్థమని తెలిపారు. అలాగే ఇది శివ, పార్వతుల వివాహం జరిగిన రోజు కాగా ఈ రోజు రాత్రి శివుడు తాండవం చేసే రోజని రాంమోహన్ తెలిపారు. అనంతరం శివరాత్రి ఉపావాసం, జాగారణ ప్రాశస్తాన్ని పిల్లలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లీకార్జున్, ప్రైమరి స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు పుష్పకుమారి, కిషన్, జగధీశ్వర్ రెడ్డి, చంద్రప్రకాష్ రెడ్డి, సత్యనారాయణ, వెంకట్రాముడు, మంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

షాదీ ముబారక్, కళ్యాణ్ లక్ష్మి చెక్కుల పంపిణీ

- రూరల్ ఎమ్మెల్యే రేకులపల్లి భూపతిరెడ్డి చేతుల మీదుగా కార్యక్రమం

ధర్పల్లి(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో షాదీ ముబారక్, కళ్యాణ్ లక్ష్మి చెక్కుల పంపిణీ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి చేతుల మీదుగా ఇందల్వాయి, ధర్పల్లి, సిరికొండ మండలాలకు చెందిన 308చెక్కుల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి మాట్లాడుతూ మేము అధికారంలోకి వచ్చి మూడు నెలలే అవుతుంది అన్ని సంక్షేమ ఫలాలు అందిస్తున్నాము మేము అధికారంలోకి రాకముందే టిఆర్ఎస్ వాళ్ళు మాట్లాడుతుంనద్రు కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ ఆగిపోతుందని ఆగిపోలేదు కదా వంద రోజుల లోపల మీరు ఆపిన చెక్కులను అందరికీ పంపిణీ చేస్తున్నాం, ప్రజాసమ్యా బద్ధంగా ఎన్నుకోబడిన మేము ఆరు నెలల్లో ప్రభుత్వం ఉండదని టిఆర్ఎస్ వాళ్లు అంటున్నారు మేం గేట్లు తెరిస్తే ఒక్కరు మీ బీఆర్ఏస్ లో ఒక్కరు కూడా మిగిలారు అది గుర్తుంచుకోండి ప్రధానమంత్రి తెలంగాణకు వస్తే ఆయనను తెలంగాణ అభివృద్ధి కొరకు రేవంత్ రెడ్డి కలిస్తే దాన్ని జీర్ణించుకోలేక టిఆర్ఎస్ వాళ్లు బిజెపి కాంగ్రెస్ ఒకటే కలిసిపోతున్నారు అని అనడం సిగ్గుచేటు అని అన్నారు. అన్న మూడు నెలల్లోనే ఇంటి కరెంటు బిల్లు సున్నా బిల్లు చేసినము ఒకవేళ కిరాయికి ఉన్న వారికి కూడా వేరే మీటర్ ఉంటే జీరో బిల్లు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాలరాజ్, సిరికొండ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాకారం రవి, ఇందల్వాయి అధ్యక్షుడు మహేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

కొలువులిచ్చే ప్రభుత్వమే కాంగ్రెస్

- మూడు నెలల్లో 30 వేల నియామకాలు

- ఇది నిఖార్సయిన ఇంద్రమ్మ రాజ్యం

- మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొహమ్మద్ హఫీజ్

మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్)కాంగ్రెస్ అంటేనే నిరుద్యోగ యువతకు కొలువులు ఇచ్చే ప్రభుత్వముగా రికార్డు సృష్టించిందని మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొహమ్మద్ హఫీజ్ ప్రకటించారు. ఈ మేరకు ఆయన గురువారం నాడు విలేకరులతో మాట్లాడుతూ దేశ చరిత్రలో ఎక్కడా లేనివిధంగా మూడు నెలల వ్యవధిలో 30 వేల ఉద్యోగాలు నిరుద్యోగులకు కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని ఆయన వెల్లడించారు. ఇచ్చిన మాట ప్రకారం కొలువుల జాతర చేస్తున్నామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం పదేళ్లపాటు అధికారంలో ఉండి నిరుద్యోగులను తీవ్ర అన్యాయానికి గురిచేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరిన్ని ఉద్యోగాలు ఇచ్చే కార్యచరణతో తమ ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. ఉద్యోగ నియామకలతో సమాజంలో మహిళలు అనగారిన వర్గాలకు న్యాయం జరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. చదువుకున్న యువతకు గుర్తింపు ఇచ్చే పథకాలను ప్రోత్సహించామన్నారు. నిఖార్సైన న ఇంద్రమ్మ రాజ్యం అంటే తమదేనని ఆయన వెల్లడించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మేకల రవి, అశోక్ రెడ్డి, నాగిరెడ్డి ఉన్నారు.

100 కోట్లకు టానిక్ వైన్స్ ఎగనామం

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్‌లో వెలుగులోకి వచ్చిన మరో భారీ మద్యం కుంభకోణంలో తీగ లాగితే డొంక కదులుతోంది. రెండు రోజుల పాటు సోదాలు నిర్వహించగా టానిక్ గ్రూప్ కింద నిర్వహిస్తున్న వైన్ షాపులో భారీగా అక్రమాలు జరిగినట్టు అధికారులు గుర్తించారు. ఇప్పటివరకు ఈ గ్రూప్ రూ.100 కోట్ల ట్యాక్స్ ఎగ్గొట్టినట్లు గుర్తించారు. దీంతో టానిక్ గ్రూప్ యాజమానులపై చట్టపరమైన చర్యలకు ఎక్సైజ్ శాఖ సిద్ధమైంది. అయితే గత బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో టానిక్ వైన్ షాపు కోసం ప్రత్యేక అనుమతులు తీసుకోగా ఒకే లైసెన్స్ మీద 11 వైన్ మార్ట్‌లు నడిపిస్తున్నట్టు బయటపడింది. హైదరాబాద్‌తో పాటు శివారు ప్రాంతాల్లో కూడా టానిక్ వైన్ మార్ట్‌లు నడుపుతున్నట్టు తేలింది. అయితే ఈ టానిక్ వైన్ మార్టులలో బడా బాబుల పిల్లలు పెట్టుబడులు పెట్టినట్టుగా అధికారులు గుర్తించారు. అనిత్‌రెడ్డి, రాజ్ లక్ష్మణ్‌రెడ్డి, కుప్పయ్య భారతి పేర్లపై ఈ మార్టులు నిర్వహిస్తున్నట్టుగా సోదాల్లో తేలింది. ఇందులో ఓ ఐఏఎస్ అధికారి, ఎక్సైజ్ అధికారి, పోలీస్ అధికారుల పాత్ర కూడా ఉన్నట్టు అధికారులు అనుమానిస్తున్నారు. రావుల శ్రవణ్‌రెడ్డి, అభినయ్‌రెడ్డి, అఖిల్‌రెడ్డి, ప్రియాంక రెడ్డి పాత్రలపై కూడా ఆరా తీస్తున్నారు. అనుమతులు తీసుకున్న ఆరేళ్లలో పెద్దమొత్తంలో మద్యం అమ్మకాలు జరిపినట్టు తెలుస్తోంది.అయితే టానిక్ వైన్ షాపు పేరుతో సాధారణ మద్యం లైసెన్స్ తీసుకుని అక్రమంగా విదేశీ మద్యాన్ని కూడా అమ్మినట్టుగా అధికారులు గుర్తించారు. అయితే టానిక్ వైన్ షాపుల్లో పనిచేస్తున్న ఉద్యోగుల పేరుతో లైసెన్స్‌లు తీసుకున్నట్టుగా తేలింది. అన్ని వైన్ షాపుల్లా కాకుండా ఈ టానిక్ గ్రూప్ వైన్ షాపులకు ప్రత్యేకంగా అర్ధరాత్రి ఒంటి గంట వరకు మద్యం అమ్మకాలకు అనుమతి ఇవ్వటం గమనార్హం. గచ్చిబౌలి, బోడుప్పల్, మాధాపూర్‌లో షాపుల్లో ముగ్గురు అధికారుల కుటుంబసభ్యుల పాత్ర ఉన్నట్టుగా అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. టానిక్ గ్రూప్ యజమానులతో పాటు అడ్డగోలుగా పర్మిషన్లు ఇచ్చిన అధికారులపై చర్యలకు రంగం సిద్ధం

చేస్తుంది ఎక్సైజ్ శాఖ. ఈ మేరకు టానిక్ షాపు నిర్వాహకులకు నోటీసులు జారీ చేసింది. అర్ధరాత్రి 2 గంటల వరకు అమ్మకాలు జరపడానికి ఇచ్చిన అనుమతులను రద్దు చేస్తూ కీలక ఆదేశాలు జారీ చేసింది. టానిక్ వైన్‌షాపు సమయాలను రాత్రి 11 గంటలకు షాపును మూసివేయాలని ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

వైఎస్సార్ చేయూత పంపిణీ ఉత్సవాలు

కీలక ప్రసంగం చేశారు. ఆయన మాట్లాడుతూ "మహిళా దినోత్సవం ముందు రోజు అక్కచెల్లెమ్మలకు ఆర్థిక సాయం చేయడం సంతోషంగా ఉంది. 58 నెలల పరిపాలనలో అక్కచెల్లెమ్మల ఆర్థిక సాధికారతే లక్ష్యంగా మన ప్రభుత్వం ముందడుగు వేసింది. మహిళల సాధికారతకు దేశంలో మరే రాష్ట్రం చేయని విధంగా మన ప్రభుత్వం చేయూత అందించాం. ఈ వైఎస్సార్ చేయూత పథకం ద్వారా ప్రతీ మహిళకు ఆర్థిక స్వావలంబనం చేకూరింది. అక్క చెల్లెమ్మలకు ఆర్థిక బరోసా కల్పించినందుకు గర్వపడుతున్నాను. చేయూత ద్వారా అక్కచెల్లెమ్మలకు రూ.75 వేలు ఇస్తున్నాం. నామినేటెడ్ పోస్టుల్లోనూ మహిళా రిజర్వేషన్లు కల్పించాం. ఈ వైఎస్సార్ ఆసరాతో పొదుపు సంఘాలకు ఊపిరి పోశాం. మహిళల రక్షణ కోసం దిశా యాప్ తీసుకొచ్చాం. మేనిఫెస్టోలో చెప్పిన హామీలన్నింటినీ అమలు చేశాం. మన పాలనలో ఎన్ని నిధులు జమ అయ్యాయో గమనించండి" అని మహిళలను ఉద్దేశించి సీఎం జగన్ తెలిపారు. ఇక ఇదే సభపై నుంచి టీడీపీ, జనసేన కూటమిపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ పై సీఎం జగన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "చంద్రబాబు పేరు చెబితే మోసాలు, వంచనలే గుర్తొస్తాయి. చంద్రబాబు పేరుచెబితే పొదుపు సంఘాలకు చేసిన దగా గుర్తొస్తుంది. దత్తపుత్రుడికి పేరు చేబితే వివాహ వ్యవస్థకే మచ్చగా గుర్తొస్తాడు. కార్లను మార్చినట్లు భార్యలను మార్చేస్తాడు. వీరద్దరూ కలిసి 2014లో వాగ్దానాలు ఇచ్చిన మోసం చేశారు. బ్యాంకుల్లో పెట్టిన బంగారం విడిపిస్తానంటూ దగా చేశారు" చంద్రబాబు పవన్ లపై సీఎం జగన్ నిప్పులు చెరిగారు.

ప్రజా ప్రయోజనాల కోసమే ఓ మెట్టు దిగాం

ప్రభుత్వమే అధికారులతో సమీక్షించి రక్షణ శాఖకు భూములు అప్పగించామని వివరించారు. 'బీఆర్ఎస్ హయాంలో గంజాయి, పబ్బులు, డ్రగ్స్ వచ్చాయి. ప్రజా ప్రయోజనాల కోసమే ఓ మెట్టు దిగాను. రాజకీయాల కోసం కాదు. అభివృద్ధి కోసం ఓ మెట్టు దిగినా తప్పులేదు. బీఆర్ఎస్ పాలనలో హైదరాబాద్ లో ఏదైనా శాశ్వత అభివృద్ధి చేశారా.? అభివృద్ధి కోసం కేంద్రాన్ని అడుగుతూనే ఉంటాం. వారు సహకరించకుంటే కొట్లాడుతాం. ఎన్నికలప్పుడే రాజకీయాలు. తర్వాత అభివృద్ధే మా లక్ష్యం. రాబోయే రోజుల్లో కంటోన్మెంట్ ప్రాంతాన్ని కూడా అభివృద్ధి చేస్తాం.' అని పేర్కొన్నారు.

కేటీఆర్ ఆమరణ దీక్ష చేయాలి

మా పోరాటం ఫలించిందని కేటీఆర్ అంటున్నారని.. ఏం పోరాటం చేశారని సీఎం రేవంత్ ప్రశ్నించారు. ట్విట్టర్ లో పోస్టులు పెట్టడమేనా.? అంటూ ఎద్దేవా చేశారు. 'మేం అనుమతులు తీసుకొస్తే ఆయన పోరాటంగా చెప్పుకుంటున్నారు. హైదరాబాద్ నగర అభివృద్ధి కోసం కేటీఆర్ ఇందిరా పార్కు వద్ద ఆమరణ దీక్ష చేయాలి. కేటీఆర్ చచ్చుడో అభివృద్ధికి నిధులు వచ్చుడో తేలే వరకూ దీక్ష చేయాలి. ఆయన ఒకవేళ అలా దీక్షకు దిగితే మా కార్యకర్తలే ఆయనకు కంచె వేసి కాపాడతారు.' అని రేవంత్ పేర్కొన్నారు.

ఎలివేటెడ్ కారిడార్ పూర్తైతే..

రాజీవ్ రహదారిపై 11 కి.మీ పొడవుతో 6 లేన్లతో భారీ ఎలివేటేడ్ కారిడార్ ను రూ.2,232 కోట్లతో నిర్మించనున్నారు. ఈ కారిడార్ పూర్తైతే హైదరాబాద్ నుంచి సిద్ధిపేట, కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్ వైపు వెళ్లే వారికి ప్రయాణం సులభతరం కానుంది. అంతే కాకుండా మేడ్చల్ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఇంధనం మిగులుతో వాహనదారులకు వ్యయం తగ్గనుండగా నగరం నుంచి ట్రాఫిక్ ఆటంకాలు లేకుండా ఓఆర్ఆర్ వరకు చేరుకునే అవకాశం కలుగుతుంది.

ప్రత్యేకతలివే

కారిడార్ మార్గం: ప్యారడైజ్ జంక్షన్ - వెస్ట్ మారేడ్‌పల్లి - కారా?నా - తిరుమలగిరి - బొల్లారం - అల్వాల్ - హకీంపేట్ - తూంకుంట - ఓఆర్ ఆర్ జంక్షన్ (శామీర్‌పేట్)
? మొత్తం కారిడార్ పొడవు: 18.10 కి.మీ, ఎలివేటెడ్ కారిడార్ పొడవు: 11.12 కి.మీ, అండర్‌గ్రౌండ్ టన్నెల్: 0.3 కి.మీ. ? పియర్స్: 287, అవసరమైన భూమి: 197.20 ఎకరాలు, రక్షణ శాఖ భూమి: 113.48 ఎకరాలు, ప్రైవేట్ ల్యాండ్: 83.72 ఎకరాలు.

మీ అయ్యను తీసుకురా, నేను ఓడితే రాజకీయ సన్యాసమే

పోరాటాలు, బీఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతిపై కరీంనగర్ కమాన్ వేదికగా చర్చించేందుకు సిద్ధమన్నారు. తనతో చర్చించేందుకు కేసీఆర్ ను తీసుకురావాలని చెప్పారు. ఈ సందర్భంగా కేటీఆర్ కు ప్రతి సవాల్ విసిరారు. "కరీంనగర్ కు నేను చేసిన అభివృద్ధితోపాటు రాముడి అంశంపైనా ఎన్నికల్లోకి వెళుతున్నా నేను ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటాం. ఓడిపోతే హిందుత్వం, బీజేపీ గురించి మాట్లాడను. మరి నేను గెలిస్తే బీఆర్ఎస్ పార్టీని మూసేసి ఫాంహౌజ్ కే పరిమితమైతారా?"అటూ సవాల్ సంధించారు. రాముడి పేరు చెప్పుకుని ఆనాడు ఎన్టీఆర్ వద్ద ఎమ్మెల్యే టిక్కెట్ సంపాదించిన మీ అయ్య అదే రాముడి పేరున్న ఎన్టీఆర్ ను వెన్నుపోటు పొడిచిన సంగతిని గుర్తుంచుకోవాలన్నారు.

ఇకపై తన గురించి మాట్లాడేటప్పుడు నోరు హద్దులో పెట్టుకుని మాట్లాడాలని, అడ్డగోలుగా మాట్లాడితే కరీంనగర్ లో అడుగు కూడా పెట్టనీయబోమని వార్నింగ్ ఇచ్చారు.ప్రజాహిత యాత్రలో భాగంగా ఈరోజు సాయంత్రం చొప్పదండి పట్టణానికి విచ్చేసిన బండి సంజయ్ కు స్థానిక ప్రజలు బ్రహ్మరథం పట్టారు. పూలు చల్లి, పటాకులు పేల్చి ఘన స్వాగతం పలికారు. మహిళలు పెద్ద ఎత్తున ఎదురేగి మంగళహారతి పట్టి స్వాగతం పలికారు. భారీ ఎత్తున తరలివచ్చిన ప్రజలు, బీజేపీ కార్యకర్తలతో కలిసి పట్టణంలో పాదయాత్ర చేసిన బండి సంజయ్ అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.

"నీ బతుకు ఎందో చెప్పు,అమెరికాలో చిప్పలు కడిగిన నువ్వు నన్ను విమర్శిస్తావా కేటీఆర్. కేటీఆర్ అసలు పేరు అజయ్ రావు. ఎన్టీఆర్ టికెట్ ఇవ్వకుంటే పేరు మార్చి నందమూరి తారక రామారావు అని పేరు పెట్టిండు.పేరు పెట్టకుంటే మీ అయ్యకు టికెట్ వచ్చేదా కేటీఆర్? బరా బర్ రాముడి పేరు చెప్పుకొని కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థిగా వస్తున్న. కేసీఆర్ కొడుకు కేటీఆర్ కి ఏం రోగం వచ్చింది అక్క నన్ను తిట్టి పోయిండు. కండకావరం, అహంకారం తలకెక్కి కేటిఆర్ ఇష్టానుసారం మాట్లాడుతున్నాడు." రాముడిని వ్యతిరేకించే బీఆర్ఎస్ ,కాంగ్రెస్ నేతలకు చెప్తున్న.. చనిపోతా అని తెలిసిన కూడా అయోధ్య కి పోయి కట్టడాన్ని కూల్చిన వ్యక్తిని నేను. రాముడి గుడి కట్టడం కోసం వందల మంది కార్యకర్తలు చనిపోయారు.

దేవుడిని నమ్మని సన్నాసి కేటీఆర్. రాముడి గురించి మాట్లాడటానికి సిగ్గుండాలి. వేములవాడ, కొండగట్టు, ధర్మపురి పోయి ఆలయాల అభివృద్ధి చేస్తా అని కేసీఆర్ మోసం చేసిన విషయాన్ని మర్చిపోకు కేటీఆర్ అని బండి సంజయ్ అన్నారు.

హైకోర్టులో రేవంత్ సర్కార్‌కు ఎదురు దెబ్బ

సత్యనారాయణల నియామకాన్ని కొట్టి వేసే అధికారం గవర్నర్‌కు లేదని హైకోర్టు పేర్కొంది. కేబినెట్‌కు తిప్పి పంపాలి తప్ప తిరస్కరించకూడదని అభిప్రాయపడింది. మళ్లీ కొత్తగా ఎమ్మెల్సీల నియామకం చేపట్టాలని హైకోర్టు తీర్పులో పేర్కొంది. మరోసారి ఎమ్మెల్సీల పేర్లను మళ్లీ కేబినెట్‌లో ప్రతిపాదించి గవర్నర్‌కు పంపాలని హైకోర్టు ఆదేశించింది. అలాగే తెలంగాణ హైకోర్టు కాంగ్రెస్ ప్రభుత్వం గవర్నర్ కోటా ఎమ్మెల్సీలు కోదండరాం, ఆమీర్ అలీఖాన్‌ల నియమిస్తూ జారీ చేసిన గెజిట్‌ను కూడా కొట్టేసింది. హైకోర్టు తీర్పు ప్రకారం రేవంత్ సర్కార్ మరోసారి ఎమ్మెల్సీల నియామకం చేపట్టాల్సి ఉంటుంది.

బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా దాసోజు శ్రవణ్, సత్యనారాయణను కేబినెట్ నామినేట్ చేసింది. ఈ ఇద్దరి పేర్లను ఆమోదించాలని గవర్నర్ తమిళి సైకు పంపారు. గవర్నర్ మాత్రం ఈ ఇద్దరి పేర్లను తిరస్కరించారు ఎమ్మెల్సీలుగా ఎంపిక చేసేందుకు అర్హతలు లేవన్నారు. దీంతో నియామక ప్రక్రియ అక్కడే నిలిచిపోగా ఇంతలో గతేడాది ఎన్నికలు జరగ్గా బీఆర్ఎస్ ఓడింది, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. అయితే తమ పేర్లను గవర్నర్ ఎమ్మెల్సీలుగా ఆమోదించకపోవడాన్ని దాసోజు శ్రవణ్, సత్యనారాయణలు హైకోర్టులో సవాల్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టికల్ 171 ప్రకారం తమను ఎమ్మెల్సీలుగా నామినేట్ చేసిందని పిటిషన్‌లో కోర్టుకు వివరించారు.

కేబినెట్ నిర్ణయాన్ని తిరస్కరించే హక్కు గవర్నర్‌కు లేదన్నారు హైకోర్టులో ఈ పిటిషన్‌పై విచారణ కొనసాగుతోంది. ఇంతలో ప్రొఫెసర్ కోదండరామ్, ఆమీర్ అలీఖాన్ పేర్లను కాంగ్రెస్ ప్రభుత్వం గవర్నర్ కోటాకు ప్రతిపాదించింది. ఈ సిఫార్సుకు గవర్నర్ ఆమోదం తెలిపారు, హైకోర్టులో తమ పిటిషన్ పెండింగ్ లో ఉండగా గవర్నర్ కోటా ఎమ్మెల్సీలను ఆమోదించడంపై దాసోజు శ్రవణ్ , సత్యనారాయణ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై తదుపరి విచారణ వరకు ఎమ్మెల్సీల ప్రమాణ స్వీకారం చేపట్టొద్దని హైకోర్టు ఆదేశించింది. తాజాగా తీర్పును వెల్లడించింది ఈ అంశంపై తెలంగాణ ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్నది చూడాలి.

ప్రిజనరీ జగన్ విజన్ గురించి మాట్లాడడం ఎనిమిదో వింత

సభలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రసంగించారు. "మూడేళ్లుగా 3 రాజధానులతో మనల్ని ఆడుకున్నాడు. విశాఖలో జగన్ మొదట చేసింది ఏంటో తెలుసా? రూ.500 కోట్లు ఖర్చుపెట్టి ప్యాలెస్ కట్టుకున్నాడు. బాత్రూమ్ లో రూ.25 లక్షలతో కమోడ్ పెట్టుకున్నాడు. బస్ షెల్టర్ కు కూడా ఫోటోలు పెట్టుకున్నాడు. అవి గాలి వస్తే ఊడిపోతున్నాయి. ఇటీవల సముద్రంలో ఫ్లోటింగ్ బ్రిడ్జి కడితే అది కూడా కొట్టుకుపోయింది. సీఎంగా మళ్లీ విశాఖలో ప్రమాణస్వీకారం చేస్తానని అంటున్నాడు.జగన్ ది దరిద్రపు పాదం. విశాఖలో అడుగుపెట్టగానే ఎల్జీ పాలిమర్స్ గ్యాస్ లీకైంది. రెండో సారి బాయిలర్లు, రియాక్టర్లు పేలాయి. మొన్న బైజూస్ కూడా తగలబడి పోయింది. విశాఖ వెళ్లి మళ్లీ సిద్ధం అంటున్నాడు మీకు ప్రజలు అంతిమ యాత్ర సినిమా చూపిస్తారు. మొన్న ఒక గ్రాఫిక్స్ చూపించాడు

ఆ టవర్లు చూస్తే కోడికత్తి టవర్స్ గుర్తొచ్చాయి. వివరాలు వాకబు చేస్తే సాక్షిలో తయారు చేశారని చూపారు. రెండు కోడికత్తులు కలిపి చేసిన టవర్స్ చూపించారు. కనీసం దానికి ఎంత ఖర్చు అవుతోంద కూడా తెలీదు. బాబాయ్ ని లేపేసింది ఎవరు.? ఆప్షన్ -1 జగన్, ఆప్షన్-2 అవినాష్ రెడ్డి, ఆప్షన్-3 భాస్కర్ రెడ్డి, ఆప్షన్-4 పైనున్న వారందరూ ఏది కరెక్టు, నాలుగోది మొదట గుండెపోటు అని శవానికి కుట్లు వేసి హడావుడిగా అంత్యక్రియలు చేయాలని చూశారు. హత్య జరిగిన తర్వాత రోజు చంద్రబాబు ఫోటోకు చేతిలో కత్తిపెట్టి నారాసుర రక్త చరిత్ర అని రాశారు. కానీ ఇప్పుడు సునీతారెడ్డి బయటకు వచ్చి తన తండ్రిని ఎవరు చంపారో చెప్పారు. హంతకులు ప్రజాప్రతినిధులు అయ్యారని అన్నారు. విలువలు విశ్వసనీయత గురించి మాట్లాడే అర్హత జగన్ కు లేదన్నారు.ఏపీలో ప్రజాస్వామ్యం లేదని సునీతారెడ్డి అన్నారు. అవినాష్ రెడ్డిని అరెస్టు చేసేందుకు సీబీఐ వస్తే వారికి అడ్డంగా సీఎం తిరిగారని సునీత రెడ్డి చెప్పారు. సొంత చెల్లికే భద్రత లేదంటే రాష్ట్రంలో మహిళలకు భద్రత ఉంటుందా? మరో చెల్లెమ్మ అన్న విడిచిన బాణం. పాపం ఆమెను కూడా మెడ పట్టి గెంటేశారు. జగన్ మాకు వెన్నుపోటు పొడిచారని చెప్తున్నారు. వివేకా హత్య జగనాసుర రక్త చరిత్రదే. 2 నెలలు ఆగితే ప్రజా ప్రభుత్వం వస్తుంది అవినాస్ రెడ్డి జైలుకు వెళ్లడం ఖాయం. జగన్ ను చూస్తే కటింగ్, ఫిటింగ్ మాస్టర్ గుర్తొస్తాడు. బులుగు బటన్ నొక్కి రూ.10 వేస్తాడు ఎర్రబటన్ నొక్కి రూ.100 లాగుతాడు. విద్యుత్ ఛార్జీలు 9 సార్లు పెంచాడు. 3 సార్లు బస్ ఛార్జీలు పెంచాడు. క్వార్టర్ ధరలు, ఇంటి పన్ను, చెత్తపన్ను ద్వారా బాదుడే బాదుడు. అన్న క్యాంటీన్, పెళ్లికానుక, ఫీజు రీయింబర్స్ మెంట్ ఇలా వంద సంక్షేమ పథకాలు రద్దు చేశారు. ప్రజలు పడే కష్టాలను నేను పాదయాత్రలో చూశాను. చంద్రబాబు, పవన్ సూపర్-6 మేనిఫెస్టో విడుదల చేశారు. 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తాం. ఉద్యోగాలు వచ్చేదాకా రూ.3 వేలు నిరుద్యగో భృతి అందిస్తాం. చదువుకునే బిడ్డకు రూ.15 వేలు యేటా ఇస్తాం. ఎంతమంది ఉన్నా ఒక్కొక్కరికి రూ.15 వేలు ఇస్తాం.రైతులను ఆదుకునేందుకు పెట్టుబడి సాయంగా యేడాదికి రూ.20 వేలు అందిస్తాం. 18-59 ఏళ్ల మధ్య వయసున్న ప్రతి మహిళకు నెలకు రూ.1500 ఇస్తాం. ప్రతియేటా 3 గ్యాస్ సిలిండర్లు అందిస్తాం. ఆర్టీసీ బస్సులో మహిళ ఉచితంగా ప్రయాణించేందుకు సౌకర్యం కల్పిస్తాం. జగన్ ను సూటిగా ప్రశ్నిస్తున్నా ఎన్నికల ముందు బీసీ బ్యాక్ వర్డ్ క్యాస్ట్ కాదు..బ్యాక్ బోన్ క్లాస్ అని అన్నాడు. కానీ బీసీల వెన్ను విరిచాడు. బీసీలకు జగన్ పొడిచిందేంటి? 26 వేలమంది బీసీలపై దొంగ కేసులు పెట్టారు. 300 మంది బీసీలను హత్య చేశారు. అమర్నాథ్ గౌడ్, చంద్రయ్య, జాలయ్య లాంటి బీసీ సోదరులను చంపారు. 30 పథకాలు రద్దు చేశారు. స్థానిక సంస్థల్లో 34 శాతం ఉన్న రిజర్వేషన్లు 24 శాతానికి తగ్గించడంతో 16,800 మంది పదవులు కోల్పోయారు. రూ.75 వేల కోట్ల సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించారు. అందుకే బీసీలకు డిక్లరేషన్ తీసుకొచ్చాం.

50 ఏళ్లు నిండిన బీసీలకు రూ.4 వేల నెలకు పింఛన్ ఇవ్వబోతున్నాం.బీసీల రక్షణకు చట్టం తీసుకురాబోతున్నాం. సబ్ ప్లాన్ ద్వారా ఐదేళ్లలో 1.50 లక్షల కోట్లు ఖర్చు చేస్తాం. స్వయం ఉపాధి కోసం 5 ఏళ్లలో రూ.10 వేల కోట్లు ఖర్చు చేస్తాం. రూ.5 వేల కోట్లతో ఆదరణ ద్వారా పనిముట్లు కూడా అందిస్తాం. చంద్రన్న బీమా 10 లక్షలు, పెళ్లి కానుక ద్వారా రూ.లక్ష ఇవ్వబోతున్నాం. అధికారుల చుట్టూ ఆరునెలలకు ఒకసారి తిరగకుండా శాశ్వత కుల దృవీకరణ పత్రం ఇస్తాం. పెండింగ్ లో ఉన్న బీసీ భవనాలు నిర్మిస్తాం. అనంత జిల్లా అంటే మా కుటుంబానికి చాలా ప్రేమ. అనంతజిల్లా ప్రజలు ఎన్టీఆర్ ను గెలిపించి శాసనసభకు పంపారు. అందుకే కరువు జిల్లాకు కియా ను తెచ్చి చంద్రబాబు 50 వేల మందికి ఉపాధి కల్పించారు. 5 ఏళ్లలో 90 శాతం సబ్సీడీతో 1.30 లక్షల మంది రైతులకు డ్రిప్ అందించాం. హార్టి కల్చర్ హబ్ గా మార్చాం. ఏకంగా కరువు వస్తే ట్యాంకర్లు ద్వారా నీరు పంపి చీనీ చెట్లను కాపాడాం. రూ.2 వేల కోట్ల ఇన్ పుట్ సబ్సీడీ కూడా ఇచ్చాం. కానీ దున్నపోతు ప్రభుత్వం వచ్చాక అందరినీ తంతున్నాడు. 30 ఏళ్లలో ఎప్పుడూ రాని కరువు వచ్చింది. రూపాయి అయినా రైతులకు ఇన్ పుట్ సబ్సీడీ వచ్చిందా?" అని నారా లోకేశ్ ప్రశ్నించారు.

బీఎస్పీతో పొత్తు బీఆర్ఎస్‌కు మెలేనా.?

లోకసభ పరిధిలో స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి, పరకాల, వరంగల్ పశ్చిమ, వరంగల్ తూర్పు, వర్ధన్నపేట, భూపాలపల్లి స్థానాలున్నాయి. వీటిలో స్టేషన్‌ఘన్‌పూర్, వర్ధన్నపేట ఎస్సీ రిజర్వ్ స్థానాలు. అలాగే ఇటీవల బీఆర్ఎస్ నుంచి రాజ్యసభకు ఎన్నికైన వద్దిరాజు రవిచంద్ర ప్రభావం వరంగల్ తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల్లో ఉంటుందని సమాచారం. ఈ లోక్‌సభ పరిధిలోని అసెంబ్లీ నియోజవర్గాల్లోనూ బీఆర్ఎస్ స్టేషన్ ఘన్‌పూర్ మినహా మిగిలిన అన్నిస్థానాల్లో ఓడిపోయింది. అయినా పార్టీకి పట్టున్నది. ఇక్కడ కూడా కాంగ్రెస్, బీజేపీలకు చెక్ పెట్టాలనే యోచనలో కేసీఆర్ ఉన్నారు. ఈ స్థానంతో పాటు మహబూబాబాద్, ఖమ్మం లోక్‌సభ స్థానాలను దక్కించుకోవాలనే కృత నిశ్చయంతో కేసీఆర్ ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో బీఆర్ఎస్‌కు అసలు పొత్తులు అవసరం లేదని ప్రజలతోనే పొత్తులు ఉంటాయని కేటీఆర్ గర్వంగా చెప్పేవారు. మునుగోడు ఉపఎన్నికల సమయంలో కమ్యూనిస్టుల అవసరం ఎంతో ఉందని గుర్తించి వారిని ప్రగతి భవన్ కు పిలిచి సకల మర్యాదలు చేసి పొత్తులకు ఒప్పించారు. ఇప్పుడే కాదు అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లోనూ కలిసి పని చేద్దామని చెప్పారు. మునుగోడు ఉపఎన్నికల్లో గెలిచిన తర్వాత కమ్యూనిస్టులకు హ్యాండిచ్చారు. నిజానికి కమ్యూనిస్టులతో పొత్తులు పెట్టుకుని ఉంటే ఉమ్మడి ఖమ్మం, నల్లగొండ జిల్లాల్లో అంత ఘోరపరాజయాలు వచ్చేవి కావేమో. ఆ పార్టీకి కమిటెడ్ ఓటర్లు ఉన్నారు. కానీ అప్పుడు పొత్తులతో పని లేదని గట్టిగా చెప్పారు.

బీఎస్పీకి లేని బలం

బీఎస్పీ పార్టీ పరిస్థితి రోజు రోజుకు తీసికట్టుగా మారుతోంది. స్వరాష్ట్రం ఉత్తరప్రదేశ్ లోనే ఉనికి కష్టంగా ఉంది. అలాంటి పార్టీ తెలంగాణలో కూడా పెద్దగా బలం చూపించలేదు. బీఎస్పీతో పొత్తు వల్ల బీఆర్ఎస్‌కు కలసి వచ్చేదేంటి అంటే వచ్చేదేమీ లేదు పోయేదే ఎక్కువ అని లెక్కలు చూస్తే అర్థమవుతుంది. బీఎస్పీకి తెలంగాణలో ఎప్పుడూ బలం లేదు. ఇతర పార్టీల్లో టిక్కెట్లు దొరకని వారు బీఫాంలను బీఎస్పీ వి తెచ్చుకుని పోటీ చేస్తుంటారు. ఇలా ఒకరిద్దరు గెలిచి ఇతర పార్టీల్లో చేరిపోతూంటారు. అయితే ఐపీఎస్ పదవికి రాజీనామా చేసిన తర్వాత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బీఎస్పీలో చేరి పగ్గాలు చేపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించారు. బీఎస్పీని అన్ని స్థానాల్లో పోటీకి నిలబెట్టారు. కానీ బీఎస్పీకి కనీస బలం లేదని ఎన్నికల్లో తేలిపోయింది. ఆ పార్టీకి మొత్తం మీద ఒకటిన్నర శాతం ఓట్లు కూడా రాలేదు. మొత్తంగా మూడు లక్షల 20వేల ఓట్లు వచ్చాయి. అందులో లక్ష ఓట్లు సిర్పూర్ లో పోటీ చేసిన ప్రవీణ్ కు పటాన్ చెరులో పోటీ చేసిన నీలం మధుకు వచ్చాయి. మిగతా 117 మంది అభ్యర్థులు వచ్చింది రెండు లక్షల ఓట్లే. అంటే ఒక్క నియోజకవర్గంలో కూడా పట్టుమని రెండు వేల ఓట్లు లేవు. మరి ఇలాంటి పార్టీతో రాజకీయంగా బీఆర్ఎస్‌కు వచ్చే లాభమేంటి అంటే ఏమీ ఉండదని అనుకోవచ్చు.

కాంగ్రెస్‌కు తమకు ఒక్క శాతం ఓట్లే తేడా, బీఎస్పీతో కవర్ అవుతుందనుకోవడం భ్రమే

అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఒకటి, రెండు శాతం ఓట్ల తేడానే ఉందని బీఆర్ఎస్ విశ్లేషించుకుంది. ఆ రెండు శాతం ఓట్లు బీఎస్పీ ద్వారా వస్తాయని అనుకుంటున్నట్లుగా కనిపిస్తోంది. కానీ లెక్కలు అలా లేవు. సెంబ్లీ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ మనుగడపైనే చర్చ జరుగుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి అనంతరం బీఆరెస్ మాజీ ఎమ్మెల్యేలు, సిటింగ్ ఎంపీలు ఒక్కొక్కరుగా కాంగ్రెస్, బీజేపీలలో చేరుతున్నారు. పలువురు సిటింగ్ ఎమ్మెల్యేలు ఆ రెండు పార్టీలతో టచ్‌లో ఉన్నారన్న వార్తలు వినిపిస్తున్నాయి. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులైతే నిత్యం బీఆరెస్‌ను వీడుతూనే ఉన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బీఆరెస్ ఒకటి రెండు సీట్లకే పరిమితమైనా.. ఒక్క సీటు గెలవకపోయినా ఆ పార్టీ మరింత సంక్షోభంలో పడవచ్చుంటున్నారు రాజకీయ విశ్లేషకులు. అప్పుడు రానున్న రోజులలో స్థానిక సంస్థలలో బీఆరెస్ నుంచి మరింతగా వలసలు పెరుగుతాయని అంచనా వేస్తున్నారు. బీఆరెస్, బీఎస్పీ మధ్య పొత్తును తెలంగాణ ప్రజలు ముఖ్యంగా ఇటీవలీ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆరెస్‌కు దూరమైన ఎస్సీ, ఎస్టీలు ఎంత మేరకు స్వాగితిస్తారన్నది ఆసక్తికరంగా మారింది. బీఆరెస్‌ను వ్యతిరేకించిన ఆ వర్గం ఓటర్లలో ఆరెస్పీ పట్ల సానుకూలతతో యువత కొంత మేరకు బీఎస్పీకి ఓటు వేసినా ఆ వర్గాల సంప్రదాయ ఓటర్లు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపారు. వారు అప్పుడే బీఆర్ఎస్ కు ఓటు వేసే పరిస్థితి ఉండదు. ఎలా చూసినా బీఆర్ఎస్ చీఫ్ రాజకీయం తేలిపోతుంది. ఎలా చూసినా బీఎస్పీతో పొత్తుల వల్ల కొన్ని సీట్లలో పోటీ చేయకపోవడం తప్ప మరో ఉపయోగం ఉండే అవకాశాలు కల్పించడం లేదనేది ఎక్కువ మంది భావన.

మీ హృదయాలను గెలిచేందుకు వచ్చాను

పరుగులు పెడుతుందని మోదీ చెప్పారు.అభివృద్ధి చెందిన భారత దేశంలో అభివృద్ధి చెందుతున్న జమ్ము కశ్మీర్ అంతర్భాగం కావాలని ప్రధాని ఆకాంక్షించారు.ఒకానొక సమయంలో జమ్మూ కశ్మీర్ ప్రజలు తాము పొందాల్సిన ఫలాలను పొందలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు ప్రధాని మోదీ.ఒకానొక సమయంలో దేశం మొత్తం మీద చట్టం అమలవుతోంటే ఒక్క జమ్మూ కశ్మీర్ మాత్రమే నిర్లక్ష్యానికి గురైందన్నారు. దేశ వ్యాప్తంగా సంక్షేమ పథకాలు అమలవుతోంటే.. జమ్ము కశ్మీర్‌లో మాత్రం ఇది సాధ్యమయ్యేది కాదని చ

కాంగ్రెస్ పెద్దపల్లి లోక్‌సభ రేసుగుర్రం -ఊట్ల వరప్రసాద్ మాదిగ

- నేషనల్ కాంగ్రెస్ యూత్ సెక్రటరీగా గుర్తింపు
- కష్టాల్లో పార్టీని నడిపించిన యువనేత
- తల్లి గంగపుత్ర, తండ్రి మాదిగ సామాజికవర్గం
- జిల్లాలో భారీగా ఉన్న గంగపుత్ర, మాదిగ ఓట్లు

పెద్దపల్లి (ప్రశ్న న్యూస్) తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో రాజకీయాలు వేడెక్కాయి. ఈ మేరకు టిక్కెట్ కోసం ఇప్పటికే పలువురు ఆశవాహులు దిల్లీ పెద్దలను ప్రసన్నం చేసుకుంటున్నారు.

ఈ సందర్భంగా పెద్దపల్లి ఎస్సీ రిజర్వుడ్ స్థానం నుంచి ఈసారి మాదిగ సామాజిక వర్గానికి ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కాంగ్రెస్ శ్రేణులు కోరుతున్నారు. దీంతో నేషనల్ యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి ఊట్ల వరప్రసాద్ పేరు ప్రచారంలో ఊపందుకుంది. ఇప్పటికే ఎన్నోసార్లు మాల సామాజిక వర్గానికి గతంలో ఎంపీ టిక్కెట్లు కేటాయించారని అంటున్నారు. ఈసారి మాత్రం మాదిగ కులానికే కేటాయించాలన్న డిమాండ్ ఊపందుకుంది.

దిల్లీలో మంత్రి శ్రీధర్ బాబు, ప్రేమ్ సాగర్ రావు..

ఓ వైపు పెద్దపల్లి లోక్ సభ పరిధిలోని మంచిర్యాల, మంథని, పెద్దపల్లి ఎమ్మెల్యేలు మంత్రి శ్రీధర్ బాబు నేతృత్వంలో దిల్లీలో మకాం వేశారు. అధిష్టానం పిలుపు మేరకు తరలివెళ్లారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే సమక్షంలో అభ్యర్థుల ఖరారు అంశంపై తీవ్ర కసరత్తులు జరుగుతున్నాయి.

అగ్రనేతల పరిశీలనలో ఊట్ల వరప్రసాద్ పేరు..

మరోవైపు కాంగ్రెస్ అగ్రనేతలు యూపీఏ మాజీ ఛైర్ పర్సన్ సోనియా గాంధీ, మాజీ చీఫ్ రాహుల్ గాంధీ అభ్యర్థుల జాబితాను పరిశీలిస్తున్నట్లు సమాచారం.

ఈసారి మాలకు వద్దు..

ఈ క్రమంలోనే పెద్దపల్లి లోక్ సభ టిక్కెట్ గతంలో అనేకసార్లు మాల వర్గమైన వెంకటస్వామి, తర్వాత ఆయన కుమారుడు గడ్డం వివేక్ వెంకటస్వామికి ఇచ్చారు. అయితే ఈసారి ఆయన చెన్నూరు ఎమ్మెల్యేగా కొనసాగుతుండటం, ఇంకోవైపు తన కుమారుడు గడ్డం వంశీకి కాంగ్రెస్ టిక్కెట్ కోసం ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో ఈసారి మాదిగ కులానికే కాంగ్రెస్ పార్లమెంట్ టిక్కెట్ కేటాయించాలని కోరుతున్నారు.

తల్లి గంగపుత్ర, తండ్రి మాదిగ..

ఊట్ల వరప్రసాద్ ఉన్నత విద్యావంతుడు. బీఎస్సీ ఎలక్ట్రానిక్స్, ఎంసీఏ చదివాడు. ఆయన తల్లి గంగపుత్ర సామాజిక వర్గం. తండ్రి మాదిగ. ఇద్దరిదీ ఆదర్శ వివాహం. ఆయన తండ్రి ఎజికల్ రాజు కాంగ్రెస్ పార్టీలోనే పనిచేశారు. ఆయన స్ఫూర్తితోనే ప్రజా సేవ కోసం వరప్రసాద్ రాజకీయాల్లోకి వచ్చారు. పెద్దపల్లి పార్లమెంట్ సెగ్మెంట్ లో దాదాపుగా లక్ష 70 వేల గంగపుత్ర ఓట్లు, 2 లక్షల 90 లక్షల ఓట్లు మాదిగ ఓట్లు ఉన్నాయి. అధిష్టానం వరప్రసాద్ కే అభ్యర్థిత్వం ఖరారు చేస్తే ఆయా సామాజిక వర్గాల ఓట్లు కూడా ఈ యువనేతకు బదిలీ అయ్యే అవకాశం ఉందని జిల్లాలో జోరుగా ప్రచారం ఊపందుకుంది.

రేవంత్ సర్కారు ఐదేళ్లు ఉండాల్సిందే

కరీంనగర్ సెంటిమెంట్

కరీంనగర్ అంటే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు ఓ సెంటిమెంట్ అని ఇక్కడి నుంచే ఎన్నో పోరాటాలకు శ్రీకారం చుట్టారని కేటీఆర్ అన్నారు. ఆనాడు ఆంధ్రా పాలకులకు వ్యతిరేకంగా ఇక్కడి నుంచే జంగ్ సైరన్ మోగించారని ఇప్పుడు అబద్ధాల సీఎం రేవంత్ రెడ్డి పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. 'పాలమూరు సభలో సీఎం రేవంత్ భాష నాకు అర్థం కాలేదు. మానవ బాంబై పేలుతా అంటున్నారు. ఆయన పక్కనే మానవ బాంబులు ఉన్నాయి. బీఆర్ఎస్ నుంచి ఆయనకు ఎలాంటి ప్రమాదం ఉండదు. రేవంత్ ఐదేళ్ల పాలన చూశాక ఎవరు గొప్పవాళ్లో ప్రజలకు తెలుస్తుంది. ఇది కాలం తెచ్చిన కరువు అని సీఎం అంటున్నారు. కానీ, కాంగ్రెస్ తెచ్చిన కరువు. మేడిగడ్డ బ్యారేజీకి మరమ్మతులు చేసి నీళ్లు ఇవ్వొచ్చు. కానీ అలా చేయడం లేదు. కేసీఆర్ ను బద్నాం చేయాలనే చూస్తున్నారు.' అంటూ కేటీఆర్ మండిపడ్డారు. కరువు మీద కేసీఆర్ సంధించిన బ్రహ్మాస్త్రమే కాళేశ్వరం ప్రాజెక్ట్ అని వివరించారు.

కాంగ్రెస్ దుష్ప్రచారం

బీఆర్ఎస్ పాలనపై కాంగ్రెస్ ప్రభుత్వం దుష్ప్రచారం చేస్తూ తద్వారా ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తోందని కేటీఆర్ మండిపడ్డారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఓటేస్తే అది బీజేపీ గెలుపునకే కారణమవుతుందనేది అంతా గమనించాలని అన్నారు. ఎన్నికల తర్వాత రేవంత్ మరో ఏక్ నాథ్ షిండే, హిమంత బిశ్వశర్మ కాబోతున్నారనేది గ్యారెంటీ అంటూ ఎద్దేవా చేశారు. 'మరో 10 రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి వంద రోజులు పూర్తవుతుంది. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలి. మగాడివైతే ఒక్క సీటు గెలిపించుకోవాలని సీఎం రేవంత్ నాకు సవాల్ చేశారు. ఇద్దరం రాజీనామా చేసి మల్కాజిగిరిలోనే తేల్చుకుందాం అంటే చడీ చప్పుడు లేదు.' అంటూ కేటీఆర్ ధ్వజమెత్తారు.

బండి సంజయ్ కు సవాల్

కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ఎప్పుడు ఏం మాట్లాడుతారో ఆయనకే తెలియదని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. చొక్కారావు, బద్దం ఎల్లారెడ్డి, కేసీఆర్ వంటి మహానుభావులు ఇక్కడి నుంచి ప్రాతినిధ్యం వహించారని గుర్తు చేశారు. ఐదేళ్లు ఎంపీగా ఏం చేశారో చెప్పాలని బండి సంజయ్ ను నిలదీశారు. గత పదేళ్లలో ఐదేళ్లు వినోద్ కుమార్ ఎంపీగా ఉన్నారని మరో ఐదేళ్లు బండి సంజయ్ ఎంపీగా ఉన్నారని, కేంద్రంలో పదేళ్లు మోదీ ప్రధానిగా ఉన్నారని అన్నారు. ఈ పదేళ్లలో కరీంనగర్ కు ఎవరు ఏం చేశారో.? తేల్చుకునేందుకు బహిరంగ చర్చకు సిద్ధమా అంటూ సవాల్ విసిరారు. డేట్ అంట్ టైం ఫిక్స్ చేయాలని ప్లేస్ మాత్రం కరీంనగర్ కమాన్ అని చెప్పారు. ఎంపీ నిధులు ఖర్చు పెట్టడం చేతకాని వారు ఎంపీగా ఎందుకు ఉండాలని మండిపడ్డారు. వచ్చే ఏడాదంతా ఎన్నికలే ఉంటాయని పార్లమెంట్ తర్వాత, పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ, కౌన్సిలర్ ఎన్నికలు ఉంటాయని కేటీఆర్ వివరించారు. ఆ ఎన్నికల్లో అందరినీ గెలిపించుకునే బాధ్యత తమదే అని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

నటులకు ఆత్మగౌరవం ముఖ్యం

కంగనా పోస్ట్‌తో మరోమారు మంటలు

నిత్యం ఏదో ఓ వివాదంలో ఉండే కంగనా రనౌత్ మరోసారి వార్తల్లోకెక్కారు. ఈసారి ఇన్‌డైరెక్ట్‌గా తన ఇండస్ట్రీపైన, సెలబ్రిటీలపైనే సెటైర్లు వేసి బాలీవుడ్‌లో మంట లేపింది. ఇప్పుడు ఈ విషయం హిందీ పరిశ్రమతో పాటు సోషల్ మీడియాలోనూ హాట్ టాపిక్‌గా మారింది. ఏ విషయం మనసులో దాచుకోకుండా మోహం మీద కొట్టినట్లు చెప్పే ఈ ముద్దుగుమ్మ తాజాగా నటులకు ఆత్మగౌరవం ముఖ్యమంటూ ఓ పోస్టు పెట్టి అగ్గి రాజేసింది. విషయానికొస్తే.. ఈ మధ్య గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో అంబానీ ఇంట్లో అనంత్, రాధికల ప్రీ వెడ్డింగ్ సెలబ్రేషన్స్ మూడు రోజుల పాటు జరిగిన సంగతి తెలిసిందే. ఈ వేడుకలకుదే , విదేశాల నుంచి చాలా మంది పెద్ద ప్రముఖులు హాజరైన సంగతి తెలిసిందే. అదేవిధంగా బాలీవుడ్ నుంచి కూడా దాదాపు టాప్ స్టార్స్ హీరో హీరోయిన్స్ అందరు పాల్గొనడమే కాక ఆడి పాడారు. ఆ వీడియోలు కూడా సామాజిక మాధ్యమాల్లో బాగానే వైరల్ అయ్యాయి. అయితే ఈ కార్యక్రమంలో బాలీవుడ్ క్వీన్‌గా పేరు సంపాదించుకున్న కాంట్రవర్సీ క్వీన్ కంగనా రనౌత్ పార్టిసిపేట్ చేయలేదు కానీ పరోక్షంగా ఆ కార్యక్రమంలో పాల్గొన్న వారిపై కామెంట్లు చేసింది. దీంతో ఈ అంశం నార్త్‌లో బాగా చర్చనీయాంశం అవుతోంది. అసలు ఆమె సోషల్‌మీడియాలో పెట్టిన పోస్టు సారాంశం ఏంటంటే.. ప్రతి ఒక్కరికి డబ్బుకంటే ఆత్మగౌరవం ముఖ్యమని నేను నా సెల్ఫ్ రెస్పెక్ట్‌ను చంపుకోలేనంటూ గతంలో లతా మంగేష్కర్ ఓ ఇంటర్వ్యూలో చెప్పిన మాటలను కంగనా రనౌత్ గుర్తు చేసింది. గతంలో లతా మంగేష్కర్ గారు చెప్పిన మాటలను నేను ఇప్పటికీ తూచా తప్పకుండా పాటిస్తానని, అవతలి వారు ఎంత ధనవంతులైనా వారెంత డబ్బిచ్చినా పెళ్లిళ్లలో పాడనని చెప్పి తను మరణించేంత వరకు ఆ మాట మీదనే ఉందన్నారు. నేను పుట్టి ఈ స్థాయికి వచ్చేంత వరకు కూడా ఆర్థికంగా చాలా ఎదురు దెబ్బలు తిన్నప్పటికీ, అవతలి వాళ్లు కోట్లలో డబ్బు ఇస్తామని చాలా సార్లు ఆఫరిచ్చినా వేరే వాళ్ల వేడుకల్లో డ్యాన్సులు చేయలేదని, చివరకు ఐటమ్ సాంగ్స్ కూడా చేయలేదని కంగనా రనౌత్ స్పష్టం చేశారు.

నేడు కన్నప్ప ఫస్ట్ లుక్ విడుదల

టాలీవుడ్ హీరో మంచు విష్ణు హీరోగా రూపొందుతోన్న తాజా సినిమా 'కన్నప్ప' దూర్జటి విరచిత 'శ్రీకాళహస్తీశ్వర మహత్యం' కావ్యం ఆధారంగా మంచు విష్ణు నిర్మిస్తున్న ఈ చిత్రానికి మహాభారతం సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ న్యూజిలాండ్‌లో జరుగుతుంది. ఇక అత్యంత భారీ బ్జడెట్‌తో పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రం రూపొందుతోంది. ఈ సినిమాకు సంబంధించి ఇప్పటికే మోషన్ పోస్టర్ విడుదల చేసిన విషయం తెలిసిందే.

తాజాగా మూవీ నుంచి మేకర్స్ 'కన్నప్ప' ఫస్ట్ లుక్ అప్‌డేట్ ఇచ్చారు. ఈ మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మహా శివరాత్రి కానుకగా.. మార్చి 08 మధ్యాహ్నం 2.55 గంటలకు విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఇక ఈ చిత్రంలో అగ్ర హీరో ప్రభాస్ శివుడి పాత్రలో నటించబోతున్నారు. ఈ విషయాన్ని మంచు విష్ణు అధికారికంగా వెల్లడించారు. కన్నప్ప మొదట నాస్తికుడు అన్న విషయం తెలిసిందే. ఆ తర్వాత శివుడికి భక్తుడిగా మారతాడు. ఇక అతడు శివుడి భక్తుడిగా ఎలా మారాడు అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే. అయితే భక్త కన్నపస్ప పేరుతో కృష్ణంరాజు గతంలోనే హిట్ సినిమా అందించారు.

నేడు ప్రేములు చిత్రం విడుదల

మలయాళంలో చిన్న సినిమాగా విడుదలై బ్లాక్ బస్టర్ అయిన తాజా చిత్రం 'ప్రేమలు' ఫిబ్రవరి 9న విడుదలైన ఈ చిత్రం పాజిటివ్ టాక్‌తో దూసుకెళుతుంది. ప్రముఖ మలయాళ నటుడు ఫహద్ ఫాజిల్ నిర్మించిన ఈ సినిమాను గిరీష్ ఏడీ దర్శకత్వం దర్శకత్వం వహించగా.. నస్లేన్, మమితా, అల్తాఫ్ సలీమ్, మీనాక్షి రవీంద్రన్, అఖిల భార్గవన్ ప్రధాన పాత్రలు పోషించారు. మలయాళంలో బ్లాక్ బస్టర్ అందుకున్న ఈ సినిమాను తెలుగులో 8న విడుదల చేస్తున్నారు. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ తెలంగాణ బొమ్మలు సాంగ్ ఫుల్ వీడియోను విడుదల చేశారు. ఇక ఈ సాంగ్ చూస్తే.. మొత్తం హైదరాబాద్‌ని ఒక సాంగ్‌లో కవర్ చేశారని చెప్పుకోవచ్చు. ముఖ్యంగా ఈ పాటలో వచ్చిన చార్మినార్, గోల్కొండ కోట, ట్యాంక్‌బండ్, తెలంగాణ సెక్రటేరియట్, అంబేద్కర్ విగ్రహం, దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జి సీన్స్ అయితే సాంగ్‌కు హైలెట్‌గా నిలిచాయి. ఇక ఈ సాంగ్ చూసిన ఓ నెటిజన్లు మా అందమైన హైదరాబాద్‌ను ఎంతో అందంగా చూపించినందుకు ధన్యవాదాలు. ప్రేమతో మీ తెలంగాణ పోరగాళ్లు అంటూ కామెంట్ చేస్తున్నారు. ఈ పాటకు సుహైల్ కోయా లిరిక్స్ అందించగా.. కె జి మార్కోస్, విష్ణు విజయ్ పాడారు. విష్ణు విజయ్ సంగీతం అందించాడు.

సుహాన్ ప్రసన్నవదనం

టాలీవుడ్ నటుడు సుహాస్ వరుస సినిమాలతో దూసుకుపోతున్నాడు. ఇప్పటికే అంబాజీపేట మ్యారేజీ బ్యాండు సినిమాతో హిట్ కొట్టిన ఈ హీరో మరో డిఫరెంట్ కాన్సెప్ట్‌తో ముందుకువస్తున్నాడు. సుహాస్ నటిస్తున్న తాజా చిత్రం 'ప్రసన్నవదనం'. ఈ సినిమాకు అర్జున్ వైకే దర్శకత్వం వహిస్తుండగా.. పాయల్ రాధాకృష్ణ, రాశీ సింగ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. లిటిల్ థాట్స్ సినిమాస్, అర్హ మీడియా బ్యానర్‌పై మణికంఠ ఏ÷హా, ప్రసాద్ రెడ్డి ÷ఖీ సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్ విడుదల చేయగా ఆకట్టుకుంది. ఇదిలావుంటే తాజాగా ఈ చిత్రం నుంచి మేకర్స్ టీజర్ విడుదల చేశారు.

ఇక ఈ టీజర్ గమనిస్తే.. సుహాస్ ఈ సినిమాలో ఫేస్ బ్లైండ్‌నెస్ అనే వ్యాధితో బాధపడుతుంటాడు. ఈ వ్యాధి వచ్చిన వారు ఒక వ్యక్తికి సంబంధించి మొహం తప్ప అన్ని గుర్తుపడతారు. అయితే ఈ వ్యాధి ఉన్న సుహాస్‌కు అనుకోకుండా ఒక సమస్య ఎదురవుతుంది. ఇక ఆ సమస్య నుంచి సుహాస్ ఎలా బయటపడ్డాడు అనేది సినిమా స్టోరీ. ఇంట్రెస్టింగ్‌గా సాగిన ఈ టీజర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.

బాలకృష్ణకు సెట్‌లో కోపం ఎక్కువ

దర్శకుడు రవికుమార్ వ్యాఖ్యలపై అభిమానుల ఆగ్రహం

నందమూరి బాలకృష్ణ, తమిళ దర్శకుడు కెఎస్ రవికుమార్ తో రెండు సినిమాలు వరసగా చేశారు. 2018లో 'జై సింహ' ఆ తరువాత మరుసటి సంవత్సరం అంటే 2019లో 'రూలర్' అనే సినిమాకి పనిచేశారు. ఇప్పుడు రవికుమార్ వార్తల్లో వున్నారు, ఎందుకంటే అతను బాలకృష్ణపై చేసిన కొన్ని వ్యాఖ్యలకు అభిమానులు రవికుమార్ పై ఫైర్ అవుతున్నారు. ఇంతకీ విషయం ఏమిటంటే రవికుమార్ 'గార్డియన్' అనే తమిళ సినిమా మీడియా సమావేశానికి హాజరయి అక్కడ బాలకృష్ణపై చేసిన వ్యాఖ్యలు వైరల్ అయ్యాయి, అందుకని బాలకృష్ణ అభిమానులు రవికుమార్ ట్రోల్ చేస్తున్నారు. ఇంతకీ రవికుమార్ బాలకృష్ణ గురించి ఏమ్మన్నారంటే 'షూటింగ్ సమయంలో ఎవరేనా నవ్వితే బాలకృష్ణకి కోపం వస్తుందని, వెంటనే ఆ నవ్విన వ్యక్తిని పిలిచి కొడతారని' చెప్పారు రవి కుమార్. అలా ఒకసారి బాలకృష్ణతో సినిమా చేస్తున్నప్పుడు తన సహాయ దర్శకుడు అయిన శరవణన్ ని ఫ్యాన్ తనవైపు తిప్పమన్నాను అని, అతను అనుకోకుండా ఆ ఫ్యాన్ బాలకృష్ణ వేపు తిప్పాడని, ఆ గాలికి బాలకృష్ణ విగ్ ఒక్కసారిగా కదిలిందని, అది చూసి సహాయ దర్శకుడు వెంటనే నవ్వాడని చెప్పారు రవికుమార్. అతను నవ్వటం చూసి బాలకృష్ణకి వెంటనే కోపం వచ్చిందని, 'ఎందుకు నవ్వుతున్నావ్' అని గట్టిగా అతనిపై అరిచారని, ఎక్కడ సహాయ దర్శకుడిని కొడతాడో అని నేను బాలకృష్ణ దగ్గరికి వెళ్లి సర్ది చెప్పాను అని రవికుమార్ చెప్పుకొచ్చారు. అయినా కూడా బాలకృష్ణ వినలేదు అని, ఆ సహాయ దర్శకుడిపై అరిచి అక్కడనుంచి వెళ్లిపొమ్మని చెప్పారని రవికుమార్ అప్పుడు జరిగిన సంఘటనలను చెపుతూ బాలకృష్ణ గురించి చెప్పుకొచ్చారు. బాలకృష్ణ అభిమానులు రవి కుమార్ చేసిన వ్యాఖ్యలని తప్పుపట్టారు. బాలకృష్ణ వ్యక్తిత్వం తెలిసినవాళ్ళు ఎవరూ అలా మాట్లాడరని, ఎందుకంటే రవికుమార్ కి సినిమాలు ఎవరూ ఇవ్వనటువంటి సమయంలో బాలకృష్ణ పిలిచి మరీ అతనితో రెండు సినిమాలకి దర్శకత్వం ఇప్పించారని, అటువంటి బాలకృష్ణపై రవికుమార్ ఆలా వ్యాఖ్యలు చెయ్యడం తగదని అభిమానులు అంటున్నారు. దర్శకుడు చెప్పినట్లు చేసే నటుడు బాలకృష్ణ అని చాలా సందర్భాల్లో చెప్పి, ఇప్పుడు ఇలా వ్యంగ్యంగా మాట్లాడటం వలన బాలకృష్ణ కంటే అతని అభిమానులమైన మాకు ఇంకా ఎక్కువ కోపం వస్తోందని, రవికుమార్ పై సామాజిక మాధ్యమాల్లో బాలకృష్ణ అభిమానులు విరుచుకుపడుతున్నారు.

తగ్గిన మహిళ నేతల ప్రభావం

– తెలుగు రాష్ట్రాల్లో మహిళా నేతల మౌనం

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) రెండు తెలుగు రాష్ట్రాల రాజకీయాలను నిశితంగా గమనించిన వారికి ఓ విషయం స్పష్టంగా అర్థమవుతుంది. ఒకప్పుడు ఉమ్మడి ఏపీ రాజకీయాల్లో ఎంతోమంది మహిళా నేతలు కీలక స్థానాల్లో పని చేశారు. ముఖ్యమంత్రి ఎవరున్నా కీలక అమాత్య పదవుల్లో మాత్రం మహిళామణులు కూర్చునేవారు. రాజకీయంగానూ, ప్రజాసేవలో తమదైన ప్రత్యేకత చాటుకున్నారు. అయితే, ఆ పరిస్థితి ప్రస్తుతం చాలావరకు మారిందని రాజకీయాల్లో మహిళల ప్రాభవం తగ్గిందనే రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఒకప్పుడు ఏ విషయంపైనైనా, ఏదైనా సమస్యపైనా మహిళా నేతలు పూర్తి అవగాహనతో అధికారమైన, ప్రతిపక్షమైనా అవతలి నేతలను ముప్పు తిప్పలు పెట్టేలా మాట్లాడేవారు. కానీ ప్రస్తుతం ఆ పరిస్థితి పూర్తిగా మారింది. అసభ్య పదజాలాలు, దూషణ, ప్రతిదూషణలతో దిగజారిపోయేలా ఉన్న ప్రస్తుత రాజకీయాల్లో అతి కొద్ది మంది మహిళా నేతలు మాత్రమే అన్నింటినీ తట్టుకుని నెగ్గుకొస్తున్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని రాజకీయ ముఖచిత్రంలో అప్పటి మహిళా నేతల ప్రాధాన్యం, నేటి మహిళా నేతల మనుగడ ఎలా ఉందో ఓసారి పరిశీలిస్తే 2014 ఎన్నికలకు ముందు వరకు తెలుగు రాష్ట్రాల్లో రాజకీయాలు చాలా హుందాగా సాగేవి. విమర్శలు కూడా సహేతుకంగానే ఉండేవి. పాలనాపరమైన అంశాల్లో లోపాలు ఎత్తి చూపించడం ద్వారా ప్రతిపక్ష పార్టీలను ఇబ్బందులకు గురి చేసే ప్రయత్నాలు చేసేవారు. పురుష నేతలకు ధీటుగా మహిళా నేతలు తమదైన మాటల తూటాలను పేల్చేవారు. ఈ జాబితాలో ఇటు శ్రీకాకుళం నుంచి అటు హైదరాబాద్ వరకూ ఎంతోమంది మహిళా నేతలు ఉన్నారు.

ప్రస్తుత పరిస్థితి పూర్తిగా మారింది

ఒకప్పుడు రాజకీయంగా ఉన్నత స్థానాలు అధిరోహించిన ఎంతోమంది మహిళా నేతలు ప్రస్తుత రాజకీయాల్లో తమ ఉనికిని చాటుకునేందుకు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనేది రాజకీయ విశ్లేషకుల భావన. గతంలో రాజశేఖర్ రెడ్డి హయాంలో మంత్రులుగా పని చేసిన సబితా ఇంద్రారెడ్డి, డీకే అరుణ, గల్లా అరుణకుమారి, పనబాక లక్ష్మి, అలాగే టీడీపీ హయాంలో మంత్రులుగా పని చేసిన నన్నపనేని రాజకుమారితో పాటు ఎంపీలు, ఎమ్మెల్యేలుగా పని చేసిన కొత్తపల్లి గీత, కిల్లి కృపారాణి, బుట్టా రేణుక వంటి ఎంతోమంది మహిళా నేతలు రాజకీయంగా ప్రస్తుతం ఎక్కడ యాక్టివ్ గా కనిపించడం లేదు. సబితా ఇంద్రారెడ్డి కేసీఆర్ మంత్రివర్గంలో మంత్రిగా పని చేసినప్పటికీ గతంలో మాదిరిగా ఆమె ఏమాత్రము యాక్టివ్ గా ఉండడం లేదు.

అప్పుడు ఫైర్ బ్రాండ్స్-ఇప్పుడు కూల్ బ్రాండ్స్

ఒకప్పుడు తెలుగు రాష్ట్రాల్లో ఫైర్ బ్రాండ్ గా పేరుగాంచిన కొండా సురేఖ రాజకీయంగా ఎత్తుపల్లాలను ఎదుర్కొని మళ్లీ ఇప్పుడు బలంగా నిలబడగలిగారు. రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో చేరి మళ్లీ పునఃవైభవం దిశగా అడుగులు వేస్తున్నారు. అలాగే, మంత్రి సీతక్క సైతం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని ఆదివాసీల కష్టాలు తీర్చిన మనిషిగా వారి మనసులు గెలిచి నిలిచారు. ఇక మిగిలిన మహిళా నేతల్లో చాలామంది రాజకీయంగా తమ ఉనికిని చాటుకునే ప్రయత్నం చేస్తున్నారు. గల్లా అరుణకుమారి పూర్తిగా రాజకీయాలకు దూరమైపోయారు. కిల్లి కృపారాణి మరోసారి తన రాజకీయ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు ప్రయత్నాలు సాగిస్తున్నారు. బుట్టా రేణుక వైసీపీ నుంచి పోటీ చేసేందుకు సిద్ధపడుతున్నారు. నన్నపనేని రాజకుమారి తెలుగుదేశం పార్టీలో ఉన్నప్పటికీ ఆమె స్థానం ఏమిటో ఇప్పటికీ ఎవరికీ తెలియడం లేదు. ఒకప్పుడు ఆమె మీడియా ముందుకు వచ్చి మాట్లాడితే ప్రతిపక్షాలను ఏకిపారేసేవారు. ఆమె నోటి నుంచి వచ్చే మాటల తూటాలు ఎదుటి పార్టీలను ఇబ్బందులకు గురి చేసేవి. అయితే, ఇప్పుడు ఈ మహిళా కీలక నేతలు పాలిటిక్స్ లో అంతగా యాక్టివ్ గా లేరు. కూల్ బ్రాండ్స్ గా మారిపోయారు.

రాజకీయాల్లో ఈ నేతలు

మరో కీలకమైన మహిళా నేతగా పురంధేశ్వరి పేరు చెప్పుకోవచ్చు. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా తెలుగుదేశం పార్టీని ఏర్పాటు చేసిన దివంగత ఎన్టీఆర్ కుమార్తెగా రాజకీయ అరంగేట్రం చేసిన ఆమె తన తండ్రి ఏ పార్టీని అయితే వ్యతిరేకించారో అదే పార్టీలో చేరి కేంద్రంలో మంత్రిగా కూడా పనిచేశారు. రాష్ట్ర విభజన తర్వాత ఆమె రాజకీయంగా ఒడిదొడుకులను ఎదుర్కున్నారు. గడిచిన పదేళ్లుగా రాజకీయాల్లో ఉన్నారే తప్పితే ఎక్కడ ఉన్నారు, ఏం చేస్తున్నారు అన్న విషయం కూడా తెలీలేదు. ప్రస్తుతం ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలిగా పనిచేస్తున్న ఆమె రాజకీయంగా మునుపటి హోదా కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. పనబాక లక్ష్మి ఒకప్పుడు కేంద్రమంత్రిగా పనిచేశారు. సమైక్య రాష్ట్రంలో ఈమె హవా ఎంతగానో నడిచింది. రాష్ట్ర విభజన తర్వాత ఈమె జాడ ఎక్కడ కనిపించడం లేదు. కిల్లి కృపారాణి కూడా 2009లో పార్లమెంటు స్థానానికి ఎన్నికయ్యారు. విభజన తర్వాత ఈమె కూడా తన రాజకీయ మనుగడ కోసం పాకులాడాల్సిన పరిస్థితి ఏర్పడింది. డీకే అరుణ కూడా సమైక్య రాష్ట్రంలో మంత్రిగా పని చేశారు. బీజేపీ అధ్యక్ష పదవి కోసం ఆశపడిన ఆమెకు అధిష్టానం అవకాశం కల్పించకపోవడంతో సైలెంట్ అయిపోయారు. టీడీపీలో కీలక నేతగా వ్యవహరించిన కావలి ప్రతిభా భారతి ఒకప్పుడు స్పీకర్, మంత్రిగా పని చేసిన ఆమె ఇప్పటికీ రాజకీయంగా ఉనికి కోసం ప్రయత్నిస్తున్నారు. తన రాజకీయ వారసురాలి కోసం ప్రయత్నాలు సాగిస్తున్న ఆమెకు ఆశించిన స్థాయిలో ఫలితాలు దక్కడం లేదు.

ఆ వ్యాఖ్యలే.. విమర్శలు

ఒకప్పుడు మహిళా నేతలు చేసే విమర్శలు హుందాగా ఉండేవి. తాజా రాజకీయాల్లో ఆ విమర్శలు హుందాతనాన్ని కోల్పోవడం సహా ఆరోపణలు వ్యక్తిగత దూషణలకు సైతం వెళ్తోన్న పరిస్థితి కనిపిస్తోంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో మహిళా నేతలతో పోలిస్తే ఏపీలోని మహిళా నేతల తీరు కొంత ఇబ్బందికరంగానే కనిపిస్తోందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. అధికార వైసీపీ నుంచి మహిళా నేతలు ఆర్కే రోజా, విడదల రజిని మంత్రులుగా ఉన్నారు. వీరిలో మంత్రి రోజా వైసీపీ ఫైర్ బ్రాండ్ గా గుర్తింపు పొందారు.

అయితే, కొన్నిసార్లు ఈమె చేసిన వ్యాఖ్యలు శ్రుతిమించి ఉంటున్నాయనే విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. అలాగే టీడీపీకి చెందిన మహిళా నేతలు కావలి గ్రీష్మ, పంచుమర్తి అనురాధ మీడియా సమావేశాల్లో చేసిన వ్యాఖ్యలు ఇబ్బందికరంగా ఉంటున్నాయనేది కొందరి భావన. తెలంగాణలో ఇప్పటికీ కొంతమంది మహిళా నేతలు యాక్టివ్ గానే ఉన్నారు. వీరిలో కొండా సురేఖ, సీతక్క వంటి వారు రేవంత్ రెడ్డి క్యాబినెట్ లో మంత్రులుగా పనిచేస్తున్నారు. వీరు కాస్త హుందాతనంతోనే రాజకీయాలను సాగిస్తున్నారు. ఏది ఏమైనా ప్రస్తుత రాజకీయాల్లో మహిళా నేతల ఆధిపత్యం తగ్గిపోగా సబ్జెక్టు వారీగా విమర్శలకు బదులు వ్యక్తిగత విమర్శలు, ఆరోపణలకు తావిస్తుండడంతో రాజకీయాల్లో హుందాతనం తగ్గిపోతుందన్న విమర్శలు ఉన్నాయి.

భారీగా పడిపోతున్న సెకెండ్ హ్యాండ్ ఫ్లాట్ల ధరలు

(ఆర్ కె –ప్రశ్న న్యూస్ బ్యూరో)

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో రియల్ ఎస్టేట్ భూమ్ పూర్తిగా పతనమై సామాన్యులకు అందుబాటులోకి వస్తుంది. మొన్నటి వరకు బీఆర్ఎస్ సర్కారు హయాంలో భూముల ధరలు కొండెక్కి కూర్చున్నాయి. ఎకరం వందకోట్లకు కృత్రిమ ధర సృష్టించారు కొందరు అక్రమార్కులు. మాయాజాలం చేసి అదే రేట్లకు భూములను విక్రయించేశారు. ఈ కారణంగా ఫ్లాట్లు, ఇండ్లు కొనాలి అనుకునే సామాన్యులు, పేదలు, మధ్యతరగతి వారు తీవ్ర ఇబ్బందులపాలయ్యారు. ప్రస్తుతం రియల్ ఎస్టేట్ పూర్తిగా పడిపోవడంతో హైదరాబాద్ మహానగరంలో ఫ్లాట్లు అమ్ముడుపోకుండా ఖాళీగా పడి ఉంటున్నాయి. ఫ్లాట్లు ఎక్కువగా హైదరాబాద్‌లోనే ఖాళీగా ఉన్నట్లుగా ప్రాప్ ఈక్విటీ సంస్థ సేకరించిన నివేదిక ద్వారా స్పష్టమైంది. గడిచిన మూడు నెలల్లో కట్టించిన అపార్ట్‌మెంట్ ల్లో సుమారు లక్షకుపైగా ఫ్లాట్లు ఖాళీగా ఉన్నాయి. ఈ పరిస్థితికి అధికంగా ధరల పెరుగుదల ఒక్కటే కారణమని రియల్ మార్కెట్ విశ్లేషకుల అంచనా. బిల్డర్లు ఇష్టారాజ్యంగా ధరలు పెంచి అపార్ట్మెంట్ల ఫ్లాట్లు అమ్మడం ప్రభుత్వ నియంత్రణ లేకుండా పోయింది.

ఫ్లాట్ల కొనుగోళ్లు పతనం ..

హైదరాబాద్ లాంటి మెట్రో మహానగరం వేగంగా అభివృద్ధి చెందుతోంది. మహానగరంలో ఒక్క ఫ్లాట్ కొనాలంటే లక్షల్లో డబ్బులు వెచ్చించాల్సిందే. సామాన్యులకు సొంతింటి కల నెరవేర్చుకోవాలనుకుని ఎన్నో కష్టాలు పడతారు. ఇప్పుడు అలాంటి వారికి ఫ్లాట్ రేట్లు భారీగా తగ్గుమఖం పట్టి అందుబాటులోకి వచ్చినా కోనుగోళ్లకు ఆసక్తి చూపించడం లేదు. భూమి కోసమే ఆరాటపడుతున్నారు. సొంతంగా భూమి ఉంటే ఎన్ని ఫోర్లు వేసినా తమకు నష్టం ఉండదని భావిస్తున్నారు. మరోవైపు కిరాయిలు సైతం తచ్చుకోవచ్చని అలా అప్పులు దూరం అవుతాయని అనుకుంటున్నారు. దీంతో అపార్ట్ మెంట్ లోని ఫ్లాట్లు ఖాళీ అవుతున్నాయి. బిల్డర్లు రేట్లు ఎంత తగ్గించి అమ్ముదామనుకున్నా కొనేవాళ్లు ఉండట్లేదని అంచనా. హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ బిజినెస్ ర్యాపిడ్‌గా పెరుగుతున్నా అపార్ట్ మెంట్ లోని ఫ్లాట్లు మాత్రం ఖాళీగా మిగిలిపోతున్నాయి. జనవరి నెల నుంచి ఇప్పటి వరకు అపార్ట్‌మెంట్‌లలోని ఫ్లాట్ల సేల్స్ కొనుగోళ్లు భారీగా పడిపోవడం గమనార్హం.

సవాల్ విసిరితే.. దేనికైనా సిద్ధమే

– చైనాకు గట్టి హెచ్చరిక చేసిన రాజ్‌నాథ్ సింగ్

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్): భారత్–చైనా సరిహద్దు వివాదం నేపథ్యంలో చైనాకు రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ గట్టి వార్నింగ్ ఇచ్చారు. భారత్ ఇప్పటి వరకు ఏ దేశంపై దాడి చేయలేదని తెలిపిన కేంద్ర మంత్రి.. ఏ ప్రాంతాన్ని కూడా ఆక్రమించుకోలేదని పేర్కొన్నారు. అదే ఒకవేళ ఏ దేశమైన భారత్‌కు సవాల్ విసిరితే.. తాము ధీటైన సమాధానం ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. చైనా సరిహద్దులో కొంతకాలంగా ఉద్రిక్తతలు నెలకొన్న నేపథ్యంలో రక్షణమంత్రి ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఈ మేరకు ఓ జాతీయ మీడియా నిర్వహించిన 'డిఫెన్స్ సమ్మిట్'లో గురువారం రాజ్‌నాథ్ సింగ్ పాల్గొని కీలక వ్యాఖ్యలు చేశారు. గత పదేళ్ల కాలంలో భారత రక్షణ రంగంలో చోటు చేసుకున్న మార్పులను, అభివృద్ధి వంటి అంశాలపై సైతం చర్చించారు. భూమి, గగనతలం, సముద్రం నుంచి ఎవరైనా భారత్‌పై దాడికి దిగితే తమ బలగాలు ధీటుగా బదులిస్తాయని హెచ్చరించారు.తాము ఏ దేశంపైనా దాడి చేయలేదని.. ఎవరి భూభాగాన్ని అంగుళం కూడా ఆక్రమించలేదన్నారు. కానీ, ఎవరైనా తమపై కన్నెత్తి చూస్తే, తప్పించుకునే పరిస్థితి లేదన్నారు. భారత్‌పై దాడి చేసేందుకు ప్రయత్నిస్తే తగిన సమాధానం చెప్పగలిగే స్థితిలో ఉన్నామని చెప్పారు. 2014లో కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి, రక్షణ రంగానికి తాము ప్రాధాన్యత పెంచామని కేంద్రమంత్రి తెలిపారు. ముఖ్యంగా రక్షణ రంగంలో ఆత్మనిర్భరతను ప్రోత్సహించామని, స్వదేశీ ఉత్పత్తితోపాటు రక్షణ పరికారల ఎగుమతి, సైనిక ఆధునికీకరణపై దృష్టి సారించామని చెప్పారు.దీని వల్ల భారతదేశ రక్షణ వ్యవస్థ మరింత పటిష్టమైందని పేర్కొన్నారు.

తెలంగాణలో అనుకూలంగా వాతావరణం

– 17సీట్లు గెల్చుకునేలా సన్నద్ధం కావాలి

– పార్టీ శ్రేణులతో బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్): పార్లమెంట్ ఎన్నికల కోసం పార్టీ యంత్రాంగం సిద్ధం కావాలని బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. తెలంగాణలో బీజేపీకి మంచి వాతావరణం ఉందన్నారు. అనుకూల వాతావరణాన్ని బీజేపీకి మరింత సానుకూలంగా మార్చుకోవాలని కిషన్ రెడ్డి తెలిపారు. బీజేపీ కార్యాలయంలో రాష్ట్ర ఎన్నికల మేనేజ్‌మెంట్ కమిటీ సమావేశం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. పెండింగ్ స్థానాలకు అభ్యర్థుల ఎంపికపై చర్చ నిర్వహిస్తున్నారు. ఈనెల 12న అమిత్ షా పర్యటనపై సైతం సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రధాని మోదీ అదిలాబాద్, సంగారెడ్డి సభలు విజయవంతం అయ్యాయన్నారు. పార్టీ బలహీనంగా ఉన్న ఖమ్మం, నల్గొండ జిల్లాల్లో కూడా విజయ సంకల్పయాత్ర విజయవంతమైందన్నారు. పార్టీ జెండా మీదనే యాత్ర నిర్వహించామని తెలిపారు. బీజేపీపై కాంగ్రెస్, బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తున్నాయన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ తప్పుడు ప్రచారాన్ని సమర్థవంతంగా తిప్పి కొట్టాలన్నారు. బీజేపీను దెబ్బ తీయాలని కుట్ర చేస్తున్నారని.. 17స్థానాల్లో విజయం సాధించే విధంగా ఎన్నికల నిర్వహణ ఉండాలని కిషన్ రెడ్డి కోరారు.

ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

మంథని (ప్రశ్న న్యూస్): మంథని పట్టణంలో గల కృష్ణవేణీ టాలెంట్ స్కూల్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకోని ముందస్తుగా మహిళలకి ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. అలాగే పాఠశాల విధ్యార్థులకు ఫుడ్ ఫెస్ట్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు , తల్లిదండ్రులు పాల్గొన్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588